

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com


మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 13 ఆగష్టు 2025 పేజీలు 8

# ప్రభుత్వానికి వరం.. గిరిజనులకు శాపం..!



- మిషన్ భగీరథ వేస్టేజ్ వాటర్‌తో... రెండేళ్లగా సాగుకు నోచుకోని 15 ఎకరాల గిరిజనుల పట్ట భూములు
- నిరంతరం నీటిసరఫరాతో జమ్ము మొలసిన పంట పొలాలు
- ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన గిరిజనులు
- రెండు మున్సిపాలిటీలు 88 గ్రామాలకు తాగునీరు అందించే పథకంలో అధికారుల నిర్లక్ష్యం
- రూ:300 కోట్లతో చేపట్టిన మిషన్ భగీరథ ట్రీట్మెంట్ ప్లాంట్





**పెద్దమందడి మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వంలో వనపర్తి జిల్లాలోని కొత్తకోట. వనపర్తి మున్సిపాలిటీలతో పాటు 88 గ్రామాలలో 3.90 లక్షల మంది ప్రజల దహాతి తీర్చే మిషన్ భగీరథ పథకం.. ఓ తండాకు చెందిన గిరిజన రైతుల పాలిట శాపంగా మారింది.. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి ఏలూరు రిజర్వాయర్ అక్కడి నుం డి గౌడిదేవి పల్లి నుండి రా వాటర్‌ను తరలించి పెద్దమం దడి మండలం మణిగిల్ల బుగ్గ పల్లి తండా శివారులో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 15 ఎకరాల్లో 300 కోట్ల రూపాయల వ్యయంతో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంటు( శుద్ధనిది కేంద్రం) ను ఏర్పాటు చేసింది.. ప్రతిరోజు ఏడు కోట్ల 50 లక్షల లీటర్ల నీటిని శుద్ధి చేసి ఇక్కడి నుండి కొత్తకోట వనపర్తి మున్సిపాలిటీ ల తో పాటు వనపర్తి నియోజకవర్గం లోని 88 గ్రామాలకు తాగునీటిని మిషన్ భగీరథ పథకం ద్వారా సరఫరా చేస్తారు.

ఈ ప్లాంట్‌లో నీటినిశుద్ధి చేసే క్రమం లో పెద్ద ఎత్తున వేస్టేజీ వా టర్ బయటికి రావడంతో పక్కనే ఉన్న గిరిజనుల పంట పొలాల్లో ఈ వేస్టేజీ వాటర్ సరఫరా కావడం వల్ల దాదాపు ప్రతిరోజు నీటితో తడిసిన 15 ఎకరాల గిరిజనుల పొలాలు గత రెండు సంవత్సరాల నుండి సాగుకు నోచుకోవడం లేదు .. అధికారులు వేస్టేజీ వాటర్ కోసం ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడంతో ఈ నీరు సరఫరా అవుతున్న పంట పొలాల్లో పెద్ద ఎత్తున జమ్ము మొలవడం వల్ల గిరిజ నుల వ్యవసాయ భూములు సాగుకు నోచుకోవడం లేదు.. ఈ నీటిని అరికట్టి తమ పంట పొలాలను సాగు చేసుకునే విధంగా అవకాశం కల్పించాలని అటు మిషన్ భగీరథ జిల్లా అధికారులను.

మిగతా 2లో



## ప్రతిమొక్కను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిది

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మొక్కలను నాటడమే కాకుండా సంరక్షించుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని మెట్టుగడ్డ వద్ద ఉన్న ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల కళాశాల (పిల్లలమర్రి రోడ్) ఆవరణలో 75వ వన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటిన అనంతరం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ షాషాబ్ గుట్ట ప్రభుత్వ పాఠశాల మరియు ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటడం ఆనందంగా ఉందని. మహబూబ్‌నగర్ చుట్టుపక్కల వేల ఎకరాలకు పైగా అడవులు విస్తరించి ఉన్నాయని. అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని. పట్టణంలోపల మొక్కలను పెద్ద ఎత్తున నాటి వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని. అధికారులు చెట్ల సంరక్షణ కోసం ఒక డ్యూటీ రిజిస్టర్‌ను నిర్వహించాలని సూచించారు. చెట్ల సంరక్షణకు ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం, సమాజం, విద్యార్థులు, యువత, మరియు మహిళలు అందరూ కలిసి ఒక ఉద్యమంలా చేపట్టాలని కోరారు. మొక్కలు నాటి నాలుగైదు సంవత్సరాలు సంరక్షిస్తే వందల సంవత్సరాలు మనకు గాలిని, ఫలాలను ఇస్తాయని, పచ్చదనం పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు మేలు చేకూరుతుందని. విద్యార్థులు, యువకులు, మహిళలు, ఇతరులు ఒక ఉద్యమంలా చెట్లను విరివిగా నాటాలని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాకు 58 లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వంచే లక్ష్యం నిర్దేశించబడిందని. కొన్ని శాఖలు, సంస్థలు తమ లక్ష్యాలను ఆగస్టు నెలాఖరులోపు సాధించాల్సింది. మొక్కలు నాటడానికి అనువైన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. భవిష్యత్ తరాలకు పచ్చదనం అందించడం మన బాధ్యత అని, ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్

మిగతా 2లో

## మక్తల్ మినీ స్టేడియంను అద్భుతంగా తీర్చిదిద్దుతా

- మంత్రి వాకిటి శ్రీహరి





**మక్తల్ మేజర్‌న్యూస్:** పట్టణ కేంద్రంలోని మినీ స్టేడియంలో వివిధ క్రీడా అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు, మత్స్యశాఖ మంత్రి డా.వాకిటి శ్రీహరి మంగళవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి వాకింగ్ ట్రాక్, కోకో, వాలీబాల్, టెన్నిస్ మైదానాలు సహాపలు క్రీడా వసతులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అనం తరం పలు క్రీడావిభా గాల్లో ప్రతిభ కనబరి చిన క్రీడాకారులను సన్మానించి అభినందిం చారు క్రీడల్లో నియోజ కవర్గంను ఉన్నత స్థాయికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఎండీ సోనీ బాలదేవి, స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు, డీవైఎస్ వో వెంకటేష్ శెట్టి, నాయకులు మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్, మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాస్, ఫయాజ్, శాలం, నేతలు కోళ్ల వెంకటేష్, కట్టా వెంకటేష్, కావలి రాజేందర్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బాధ్యత అందరిది

(మొదటి పేజీ తరువాయి)

సొసైటీ చే తయారు చేసిన వనమహోత్సవం పై స్లోగాన్స్ పాంప్లెట్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డి.ఆర్.డి.ఓ. నరసింహులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా బేగం, హార్టికల్చర్ అధికారి వేణుగోపాల్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఎ.నటరాజ్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలి

### - జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.రవికుమార్



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** విద్యార్థి దశ నుంచే ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవడం వల్ల అసంక్రమిక వ్యాధులైన రక్తపోటు, మధుమేహము, క్యాన్సర్లు, కాలేము మరి మూత్రపిండాల వైఫల్యం తదితర వ్యాధులను నివారించవచ్చని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ తెలిపారు. నాగర్‌కర్నూల్ సైన్స్ డిగ్రీ కళాశాల, నెల్లికొండలో విద్యార్థులకు జీవన శైలి వ్యాధుల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.రవికుమార్ మాట్లాడుతూ ప్రతిరోజు తప్పనిసరిగా 40 నిమిషాలు వ్యాయామము చేయడం, ఆహారంలో ఆకుకూరలు, కాయకూ రలు, సీజనల్ పండ్లు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా కేకులు, చిప్స్, సమోసాలు, కూల్ డ్రింక్స్ తదితర జంక్‌ఫుడ్‌ను తీసుకోవద్దని, ముఖ్యంగా పొగాకు ఉత్పత్తులైన సిగరెట్ తంబాకు, గుట్కా, ఖైనీ, జర్దా, మద్యపానం తదితరదుర అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మదన్‌మోహన్, ప్రోగ్రామ్ ఆఫ్ డాక్టర్ కృష్ణమోహన్, ఇతర అధ్యాపకులు, డిపిఓ రేనయ్య, ఎన్‌సిడి కోఆర్డినేటర్ విజయ్ కుమార్ ,మల్లేష్, హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ, డివిఎల్ఎం కుమార్, జిల్లా దిశా ప్రోగ్రాం మేనేజర్ రమేష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : ఎంపీడీఓ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మహిళలు అన్ని రంగాలలో రాణించి ఆర్థిక శక్తిగా ఎదగాలని ఎంపీడీవో జయరాం నాయక్ పేర్కొన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో గ్రామ సంఘం ఓబీలకు,వివోఏలకు నూతన మహిళా సంఘాల ఏర్పాటు అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఏపిఎం శ్రీహరి మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రతి గ్రామంలో గల మహిళా సంఘం ఓబీలు,వివోఏలు ప్రతి గ్రామంలో సంఘంలో లేని మహిళ సభ్యులను గుర్తించి(4రకాలైన సంఘాలను) 1.నూతన మహిళా సంఘం, 2.దివ్యాంగుల సంఘం, 3.60 సంవత్సరాలు పైబడిన వారి చేత వృద్ధుల సంఘం,4.15-18 సంవత్సరాల లోపు వయసు కలిగిన కిశోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలని, ఈనెల 30వ తేదీ లోపు ఈ నాలుగు రకాల సంఘాల ఏర్పాటుచేసి ఆ సంఘం పేరు పై బ్యాంకు ఖాతా తెరిపించి సెర్ప్ వెబ్సైట్లో నమోదు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమైక్య అధ్యక్షుల అనిత, కార్యదర్శి జ్యోతి, కోశాధికారి జ్యోతి, సీసీలు, వివోఓబీలు, వివోఏలు, అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.

## 18 నుంచి లైసెన్స్ డ్ సర్వేయర్ల రెండో బ్యాచ్ శిక్షణ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లాలో లైసెన్స్ డ్ సర్వేయర్ల రెండో బ్యాచ్ శిక్షణను ఈ నెల 18 నుంచి నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా రెవెన్యూ అదనపు కలె క్టర్ శ్రీను, జిల్లా సర్వే అధికారి గిరిధర్ మంగళవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలి పారు. శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ ధృవ పత్రాలతో పాటు ఒక జిరాక్స్ సెట్, ప్రభుత్వ సివిల్ సర్జన్ ద్వారా ఫిట్ నెస్ సర్టిఫికెట్ తో నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా ( స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్) కు ఈ నెల 18 న ఉదయం 11 గంటల వరకు చేరుకోవాలని జిల్లా సర్వేయర్ గిరిధర్ తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తాం : డిఐసిజి ఎం సచిన్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తామని జిల్లా పరిశ్రమల శాఖ చీఫ్ జనరల్ మేనేజర్ సచిన్ అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి సచిన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామీణ ప్రాంతాల స్వయం సహాయక బృందాలమహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో ఎఎల్ఇఎపి (అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెనియర్ అఫ్ ఇండియా) ప్రపంచ బ్యాంక్ నిధులతో భారత ప్రభుత్వ నిర్వహిస్తున్న ఆర్ ఎ ఎం పి (రైసింగ్ అండ్ యాక్సలెరేటింగ్ ఎంఎస్ఎంఇ పెర్ఫార్మెన్స్)లో భాగంగా తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలు సంయుక్తంగా ఒక రోజు అవగాహన సదస్సు నిర్వహించారు, సిజీఎం సచిన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు, ఔత్సాహిక మహిళలకు అవగాహన సదస్సు తదనంతరం పదిహేను రోజుల పరిశ్రమ నిర్వహణ, ఉత్పత్తుల మార్కెటింగ్ మెళుకువలు మరియు నైపుణ్యాభివృద్ధి శిక్షణ (Entrepreneurship and Skill Development Programme) నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆచరణీయ పరిశ్రమలకు ఉద్యమి రిజిస్ట్రేషన్, బ్యాంకుల ద్వారా ఋణ సహాయం కూడా ఇప్పించడం జరుగుతుందని సచిన్ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఎం మహేంద్రకుమార్, డిపిఎం కృష్ణయ్య, ఎ ఎల్ ఇ ఏ పి అధికారి మహమ్మద్ కసీం, ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్యాంసుందర్, ఎ పి ఎం లు చంద్రయ్య, శ్రీ దేవి, ప్రభాకర్ చారి, మహిళ సంఘాల సభ్యులు తదితరులు ఉన్నారు.

# జూపల్లి సారు... కొల్లాపూర్ రోడ్డు పనుల పై దృష్టి పెట్టండి

- నరకప్రాయంగా కొల్లాపూర్ రోడ్డు...ఇబ్బందులకు గురి అవుతున్న 50 గ్రామాల ప్రజలు
- రెండేళ్లుగా నత్త తో పోటీ పడుతున్న పనులు
- త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోతే ఆందోళనలు తప్పవు
- బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డా.రాచాల యుగంధర్ గౌడ్





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రెండేళ్లు గడుస్తున్నా వాగుపై బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంతో చెలిమిల్ల గ్రామ శివారులోని కొల్లాపూర్ ప్రధాన రహదారి ప్రయాణికులు, వాహన చోదకులకు నరకప్రాయంగా మారిందని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డా.రాచాల యుగంధర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పెబ్బేరు మున్సిపాలిటీ చెలిమిల్ల శివారులో అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను ఆయన జేఏసీ బృందంతో కలిసి పరిశీలించి, సంబంధిత అధికారులతో బ్రిడ్జి నిర్మాణ పనులను ఆగడానికి గల కారణాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మూడు వర్షాకాలాలు వచ్చిపోతున్నా చెలిమిల్ల శివారులో వాగుపై రూ.7.50 కోట్లతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. కొల్లాపూర్ నుంచి కర్నూలు వెళ్లాలంటే ఉన్న ఒకే ఒక్క ప్రధాన రహదారి ఇదేనని, అలాంటి దీనిని అధికారులు ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోయారు. దాదాపు 50 గ్రామాల ప్రజలు, పెబ్బేరు, ఇతర దూరప్రాంతాలకు వెళ్లే ఎంతో మంది స్టూడెంట్స్ ఈ రహదారి మీదుగానే ప్రాణాలు అరచేత పెట్టుకొని ప్రయాణిస్తున్నారని, వాగుపొంగితే అవతలి గ్రామాలకు పెబ్బేరుకు రాకపోకలు నిలిచిపోతున్నాయని చెప్పారు. ఇటీవల కొల్లాపూర్లో ఓ మీటింగుకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి వచ్చిన సమయంలో నామమాత్రపు మరమ్మతులు చేసి అధికారులు చేతులు దులుపుకొన్నారని ఫైర్ అయ్యారు.మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లించి బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో స్థానిక ప్రజలతో కలిసి ఆందోళన చేయడానికి కూడా వెనుకాడబోమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్, చెలిమిల్ల రామన్ గౌడ్, మ్యాదరి రాజు,యశ్వంత్ పాల్గొన్నారు.

## ఘనంగా సుప్ప ప్రకాష్ జన్మదిన వేడుకలు

### - శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్




**బాలానగర్ మేజర్‌న్యూస్:** బాలనగర్ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సుప్ప ప్రకాష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి మంగళవారం ఈ మేరకు పెద్దయ్యపల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన జన్మదిన కార్యక్రమాని మాజీ మంత్రివర్యులు డాక్టర్ లక్ష్మారెడ్డి వి శ్రీనివాస్ గౌడ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రకాష్‌ను శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్‌కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల యూత్ వింగ్ అధ్యక్షులు సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. అనంతరం పలువురికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనీ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వానికి వరం.. గిరిజనులకు శాపం..!

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్‌ను కోరినప్పటికీ అధికారుల నుండి ఇప్పటివరకు వారి నుండి ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవడం లేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. నీటి శుద్ధికి ఉపయోగించే లవణాలతో పంట పొలాలు పూర్తిగా దెబ్బతింటున్నాయని వారు అంటున్నారు.. ఇక్కడ ఏర్పాటుచేసిన నీటి శుద్ధి కేంద్రం ప్రభుత్వానికి ఒక వరం లా ఉన్నప్పటికీ ...సాగుకు తమ భూములు నోచుకోని కొందరు గిరిజనులకు మాత్రం శాపమనీ చెప్పవచ్చు... వేస్టేజీ వాటర్ ను అరికట్టి తమ పొలాలను కాపాడండి...గోపాల్ నాయక్ గిరిజన యువ రైతు...మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నుండి వస్తున్న వేస్టేజ్ వాటర్ తో తాండకు చెందిన 15 ఎకరాల భూమి సాగుకు నోచుకోవడం లేదని గతంలో పలుమార్లు మిషన్ భగీరథ అధికారులకు మరియు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోయిందని అధికారులు వెంటనే స్పందించి తమ భూముల్లో మిషన్ భగీరథ వేస్టేజీ వాటర్ ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని తాండాకు చెందిన యువ గిరిజన రైతు గోపాల్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు...



**చర్యలు తీసుకుంటున్నాం.. మెగారెడ్డి మిషన్ భగీరథ ఈ ఈ**

మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ నుండి ఫిల్టర్ బెడ్ల ద్వారా కొంత నీరు బయటకు వస్తుందని ఆ నీరును ఒకచోట నిల్వచేసి మళ్లీ ఆ నీటిని శుద్ధి చేసి తిరిగి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని .. కొన్ని నిధులు అవసరం ఉన్నాయని అవి వచ్చిన వెంటనే నీటిని రైతుల పొలాల్లోకి వెళ్లకుండా చర్యలు తీసుకుంటామని మిషన్ భగీరథ ఈ ఈ మెగా రెడ్డి తెలిపారు.

## హామీలను అడుగుతే అక్రమ అరెస్టులా



**కోడేరు మేజర్ న్యూస్:** నిరుద్యోగ సమస్యలపై గాంధీ భవన్ ముట్టడి సందర్భంగా డివైఎఫ్ఐ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు పి.శివశంకర్‌ను మంగళవారం కోడేరు మండల కేంద్రంలో అక్రమంగా అరెస్టు చేశారు.నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాల్సి నటువంటి ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. పాలక పార్టీలకు యువత తగిన గుణపాఠం చెప్తుందని వారు హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు.

## వలస వచ్చి అకాల వర్షంతో మరణించిన వలస కూలికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

- వలస కార్మికులకు భద్రత కల్పించాలి
- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య శంకర్ గౌడ్



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని గట్టునెల్లికుదురు గ్రామానికి వెళ్లి బి నర్సు అనే వ్యక్తి నిత్య అవసరాల సరుకులు తీసుకుని వస్తుండగా అకాల వర్షం రావడంతో వాగు పొంగి పొందుతున్న క్రమంలో అందులో కొట్టుకపోవడం జరిగింది. సోమవారం నాడు శవమై చెరువులో తేలాడు, గ్రామస్తులు చూసి అతని సహచరునికి చెప్పడం జరిగింది, కంకర క్రషర్ కంపెనీ వాళ్ళు వచ్చేసి పోలీసుల సహకారంతోటి శవాన్ని బయటకి తీసి ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి పంపించడం జరిగింది, తెలకపల్లి సిపిఐ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో మృతుని సంఘటన స్థలానికి వెళ్లి సందర్శించడం జరిగింది, మృతుని సహచరుడు మనోజు తో వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది, వలస కార్మికులకు రక్షణతో పాటు భద్రత కల్పించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయం కింద10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో తెలకపల్లి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వెనపల్లి రవీందర్, గొడుగు విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతల బాలుర ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ప్రతిభకు ఎం.ఈ.వో అభినందనలు



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** ఉప్పునుంతల బాలుర ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఎం.ఈ.వో చంద్రశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి, వారి నైపుణ్యాలను అభినందించారు. విద్యార్థులను తెలుగు, ఇంగ్లీష్ చదివించి, గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయించిన చంద్రశేఖర్, స్పోకెన్ ఇంగ్లీష్‌లో అద్భుత ప్రతిభ కనబరిచిన నాలుగో తరగతి విద్యార్థులు పాత్లూల రిషిత్ కుమార్, ఆలూరి చంటి, ఐదో తరగతి విద్యార్థి ఎదురిశెట్టి వరుణ్ తేజ్‌లను ప్రత్యేకంగా ప్రశంసించారు. 10వ తరగతి విద్యార్థులు కూడా చెప్పలేని విధంగా ఈ చిన్నారులు స్పోకెన్ ఇంగ్లీష్‌ను సులభంగా, ధారాళంగా మాట్లాడుతున్నారు, అని ఆయన అన్నారు.ఈ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయుడు గాజుల వెంకటేష్‌ను, నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు చందన, సంగీతలను చంద్రశేఖర్ అభినందించారు. విద్యార్థులతో మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ లక్ష్యం నిర్దేశించుకొని, దానిని సాధించేందుకు కృషి చేయాలి," అని సూచించారు. పాఠశాల రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించిన ఆయన, నాణ్యమైన విద్య కోసం పాఠశాలలో ఖాళీగా ఉన్న ఒక ఉపాధ్యాయ పోస్టును భర్తీ చేయాలని ఎం.ఈ.వోను అభ్యర్థించారు.

## తెలంగాణ కోచ్‌గా పి తిరుపతి యాదవ్ ఎంపిక

**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్ :** 78సీనియర్ నేషనల్ వాటర్ పోలో బాయ్స్ అండ్ గర్ల్స్ అహ్మదాబాద్ గుజరాత్ 13 నుంచి 17 వరకు ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది ఈ పోటీలకు చిన్నచింతకుంట మండలం లోని కురుమూర్తి గ్రామానికి చెందిన పి తిరుపతి యాదవ్ తెలంగాణ కోచ్ కు సెలెక్ట్ కావడం జరిగింది ఈయన గత 15 ఇయర్స్ ఎక్స్పీరియన్స్ కోచ్ గా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వర్కింగ్ చేస్తున్నాడు ఈయన గత 15 ఇయర్స్ నుంచి నేషనల్ ప్లేయర్స్ ని అండ్ స్టేట్ లెవెల్ ప్లేయర్స్ చాలామంది తయారు చేస్తున్నాడు ఈయన మన డిస్టిక్ తరఫున కోచ్ కావడం మన మండలం గమయత ప్రజెంట్ గచ్చిబౌలి ఇంటర్నేషనల్ స్టేడియంలో స్విమ్మింగ్ కోచ్ గా వర్కింగ్ చేస్తున్నాడు ప్రజెంట్ తెలంగాణ నేషనల్ టీంకు కోర్సుగా గుజరాత్ కు వెళుతున్నాడు.

# తెల్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ

- 24 గంటలపాటు వైద్య సేవలు అందించాలి
- ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెంపొందించాలి
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సూచించారు. మంగళవారం తెల్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిసెప్షన్ సెంటర్, ఇన్ పేషంట్, ఫిమేల్, వార్డులు, ల్యాబ్ తదితర విభాగాల పనితీరు పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీసిన కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. ప్రతి రోజు ఎంత మంది పేషంట్లు వస్తున్నారు, స్థానికంగానే కాన్పులు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. హెల్త్ సెంటర్ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీస్తూ, రికార్డులను తనిఖీ చేశారు. ఇమ్యునైజేషన్, ఏ.ఎన్.సీ చెకప్ లు, టీ.బీ ముక్త్ భారత్ అభియాన్, ఆరోగ్య శిబిరాల నిర్వహణ తదితర సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని హితవు పలికారు. హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో చేపట్టే ఆరోగ్య శిబిరాలు, ఇతర వైద్య సేవా కార్యక్రమాల గురించి ముందస్తుగానే ప్రజలకు తెలిసేలా విస్తృతప్రచారం నిర్వహించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు వంటివి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరికైనా సీజనల్ వ్యాధులు సోకితే తగిన చికిత్సలు అందిస్తూ, ఇతరులకు సోకకుండా పరిసర ప్రాంతాలను ఫాగింగ్ జరిపించాలని అన్నారు. సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో పని చేయాలని హితవు పలికారు. రౌండ్ ది క్లాక్ ఆసుపత్రులలో అన్ని సమయాలలో వైద్యులు, సిబ్బంది విధుల్లో ఉండాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ జాకీర్ అలీ, మండల వైద్యాధికారి డాక్టర్ అనిత తదితరులు ఉన్నారు.

# ఎరువుల కోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- ఎరువుల స్టాక్ వివరాలు బహిరంగ ప్రదర్శన చేయాలి
- రైతులకు నిశ్చింత, ఎరువుల కొరత లేదు
- ఎరువుల సరఫరా సజావుగా కొనసాగాలి
- జిల్లాలో రైతుల అవసరాలకు తగిన ఎరువుల స్టాక్ అందుబాటులో
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మంగళవారం తెల్కపల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువుల విక్రయ కేంద్రాన్ని జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ ఎరువుల విక్రయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రైతుల అవసరాలకు మించి ఎరువులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణం ముందు సూచిక బోర్డు తప్పనిసరి ఉంచాలని, సూచిక బోర్డుపై ఎరువుల మందుల నిలువలు పట్టికలో రాయాలని, రైతులకు సరైన ధరలకు అమ్మాలని సూచించారు. అదే విధంగా రైతులకు ఎరువులు నాణ్యతమైనవి అందించాలని, కాలం చెల్లిన (ఎక్స్ పైర్) మందులను రైతులకు అమ్మ రాదని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. గోదాం లో రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఎరువుల విక్రయాలను ఈ-పాస్ ద్వారా నిర్వహిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. స్టాక్ కొంత మిగిలి ఉన్నప్పుడే ఇండెంట్ సమర్పించి, ఎరువులను గోదాంకు తెప్పించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని, రైతులు అవసరానికి మించి ఎరువులు కొనుగోలు చేసి నిల్వ చేయవద్దని కలెక్టర్ సూచించారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ జాకీర్ అలీ, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ సహకార కేంద్రం సిఈఓ, తదితరులు ఉన్నారు.

# ఉప్పొంగుతున్న వాగులతో కోడేరుకు రాకపోకల అంతరాయం

- దశాబ్దాలుగా బ్రిడ్జిలు లేక ఇబ్బందులతో ప్రజలు
- చోద్యం చూస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు
- హై లెవెల్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలంటున్న ప్రజలు
- సిపిఎం ఆధ్వర్యంలో వాగులో నిలబడి నిరసన



**కోడేరు మేజర్‌న్యూస్:** ప్రతివర్షాకాలంలో బావాయిపల్లి, పసుపుల, ఖానాపూర్ వాగులు ఉధృతంగా ప్రవహిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు చోద్యం చూస్తున్నారు తప్ప బ్రిడ్జిలు ఏర్పాటుకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరసింహ వాగులో నిలబడి నిరసన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ఈ వాగులపై హై లెవెల్ బ్రిడ్జిలు లేకపోవడంతో ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం ఏర్పడి అత్యవసర పరిస్థితుల్లో ఎటు వెళ్లలేని స్థితిలో మండల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. మండల కేంద్రానికి ఉద్యోగులు, అధికారులు కూడా రాలేక ఇబ్బందులకు గురవుతున్నారని ఇట్టి దుస్థితిని స్థానిక ప్రజాప్రతినిధులు గుర్తించి వాగులపై హైలెవెల్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలన్నారు.అదేవిధంగా తీగలపల్లి డ్యాం పై మట్టిరోడు ఉండడంతో రోడ్డు గుంతల మయమై ఆ రూట్‌లో కూడా బస్సుల రాకపోకలు కూడా నిలిచిపోయాయి అన్నారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవ తీసుకొని బావాయిపల్లి, పసుపుల, ఖానాపూర్ వాగులపై బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పి రవి, కాకా లక్ష్మయ్య, పి.రాములు, వి రాజేష్, వి రవి, పల్లి తదితరులు పాల్గొన్నారు.

## మామిళ్ళపల్లిలో బోనాల సంబరం



**ఉప్పునుంతల, మేజర్ న్యూస్ :** ఉప్పునుంతల మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో బోనాల పండుగ సంప్రదాయ ఉత్సాహంతో అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ దేవతలకు నిర్వహించిన ప్రత్యేక పూజలు, కలశాల అలంకరణలు, బోనాల ఊరేగింపు గ్రామ వాతావరణాన్ని భక్తిమయంగా, శోభాయమానంగా మార్చాయి.మహిళలు సాంప్రదాయ వేషధారణలో, అన్నం, బెల్లం, పసుపు, కుంకుమతో అలంకరించిన బోనాలను మోసుకొని గ్రామ వీధుల్లో ఊరేగింపుగా తిరిగారు. డప్పు మేళాలు, సాంప్రదాయ నృత్యాలు, ఫోక్ డాన్స్‌లతో జాతర సందడిగా సాగింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, ఉత్సవాన్ని మరింత ఘనంగా నిర్వహించారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
13 ఆగస్టు 2025

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుఅందజేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనపురం మండల కేంద్రానికి చెందిన బోయ శ్రీహరి %ూ/హ% రాములు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో(గుండె ఆపరేషన్) బాధపడుతున్న విషయాన్ని కాంగ్రెస్ స్థానిక నాయకుల ద్వారా దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించి మెరుగైన చికిత్స కోసం బాధిత కుటుంబానికి 500000/-ఎల్ఓసి అందజేయడం జరిగింది. మండల ప్రధాన కార్యదర్శి జగదీష్, రామకృష్ణ, చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన పెద్దకొత్తపల్లి విద్యార్థి టి శేఖర్

### - అభినందించిన ఎంఈఓ శ్రీనివాసరెడ్డి పిడి బాలసుబ్రమణ్యం



**పెద్దకొత్తపల్లి. మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పెద్దకొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి టి. శేఖర్ డిస్కస్ త్రో విభాగంలో ప్రథమ స్థానాన్ని సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. రాబోయే ఆగస్టు 30, 31 తేదీల్లో మహబూబ్‌నగర్ పాలమూరు యూనివర్సిటీ సింథటిక్ ట్రాక్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో శేఖర్ పాల్గొననున్నాడు. ఈ విజయంపై పెద్దకొత్తపల్లి ఎంఈఓ కె. శ్రీనివాసరెడ్డి, పాఠశాల పిడి బాలసుబ్రమణ్యం విద్యార్థిని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు శేఖర్‌ను ఆనందించారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో వెండి పతకం సాధించిన సుచిత్ర

### - అభినంధించిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్:** జనగాం జిల్లాలోని ధర్మకాంచ మినీ స్టేడియంలో ఈ నెల ఆగష్టు 7వ తేదీన జరిగిన 4వ తెలంగాణ రాష్ట్ర జావేలిన్ త్రో సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లలో వనపర్తి జిల్లా నుండి పాల్గొన టీ. సుచిత్ర టీ. రాజు ను స్టాండింగ్ బ్రాడ్ జంపులో సిల్వర్ మెడల్ సాధించినందుకు ఆగష్టు 11వ తేదీన వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సూరబీ రాష్ట్రస్థాయి వెండి పతకం సాధించిన సుచిత్ర ను మెడల్ వేసి ప్రశంసా పత్రం ని అందజేసి శాలువా తో గానంగా సత్కరించారు. మరెన్నో మెడల్స్ సాధించి పుట్టిన గ్రామానికి, జిల్లాకు, రాష్టానికి మంచి పేరు తీసుకారావాలి అని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్, వనపర్తి జిల్లా క్రీడాల అధికారి సుధీర్ రెడ్డి వనపర్తి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నందిమల్ల శ్రీకాంత్ పీఈటీలు ఆంజనేయులు, నవీన్, పర్వతాలు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న 5 లక్షల బీమా పథకంకు రైతులు దరఖాస్తు చేసుకోండి : ఏఈఓ లోకరాజు



**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ మండలం లోనీ రైతులు అందరు మరీ ముఖ్యంగా నా క్లస్టర్ పరిధిలోని ఉత్తనూరు రెవెన్యూ శివారు రైతులు తప్పనిసరిగా రైతు భీమా నమోదు చేసుకోవాలని అలాగే గతం లో భీమా లో ఏమైనా తప్పులు ఉన్నట్లయితే ఇప్పుడు సరిచేసుకునే అవకాశం ఉన్నది. రైతు దురదృష్టవశతు మరణిస్తే 5 లక్షల ఎక్స్రేసియా కింద భీమా పథకమును అమలు చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం కాబట్టి ఈ అవకాశం నేటితో అనగా 13-08-2025 తో ముగుస్తుంది. కాబట్టి ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని ఏఈఓ లోకరాజు అన్నారు.

## ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు బ్రిడ్జిలు నిర్మించాలి

### - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సూర్య రాజశేఖర్ గౌడ్





**కోడేరు, మేజర్‌న్యూస్:** మండలంలోని నాగుల పల్లి, కర్రెన్న బావి తండా, బావాయిపల్లి, పసుపుల వాగులపై బ్రిడ్జిలను నిర్మించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సూర్య రాజశేఖర్ గౌడ్ అన్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన బ్రిడ్జిలను పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించా లన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాగులపల్లి బ్రిడ్జికి రెండు కోట్ల 10 లక్షల రూపాయలు మంజూరు కావడంతో పిల్లర్ల వరకు నిర్మించడం జరిగిందని, అదేవిధంగా కర్రెన బావి తండా వాగుపై బ్రిడ్జి నిర్మించేందుకు రెండు కోట్ల 10 లక్షల రూపాయలు మంజూరయ్యాయి అనిఆయన అన్నారు. అలాగే బావాయిపల్లి వాగుపై బ్రిడ్జి నిర్మించేందుకు ఆరు కోట్ల రూపాయలు గతంలో మంజూరయ్యాయి అన్నారు. ఇట్టి నిధులు మంజూరైన వాగులపై హై లెవెల్ బ్రిడ్జిలను ప్రారంభించి పనులుపూర్తి చేస్తే ప్రజల ఇబ్బందులు తొలుగుతాయని ఆయన అన్నారు. అలాగే పసుపుల వాగుపై కూడా హై లెవెల్ బ్రిడ్జి నిర్మిస్తే మండల ప్రజల రాకపోకలకు అంతరాయం ఉండదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న బ్రిడ్జిలపై ఎలాంటి దృష్టి సారించకపోవడంతో నేడు పరిస్థితులు ఇబ్బందికరంగా మారాయన్నారు. ప్రతి వర్షాకాలం ఇదే దుస్థితి నెలకొంటుందని ఇట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కరెన్న బావి తండ దగ్గర వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఆ గ్రామ ప్రజలు గ్రామానికే పరిమితమయ్యారు. ఇకనైనా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, జిల్లా కలెక్టర్ బ్రిడ్జిలపై దృష్టి సారించి హైలైవల్ బ్రిడ్జిలు నిర్మించాలని ఆయన కోరారు.

## అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవన్నీ పురస్కరించుకొని అచ్చంపేట పట్టణంలో భారీ ర్యాలీ





**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలో టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో ఆదివాసి దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఆదివాసి గిరిజనులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రాచీన చరిత్రకు, సంస్కృతికీ, సంప్రదాయాలకు, నిరాడంబరతకు నిలువుటద్దంగా నిలిచే జీవన శైలి ఆదివాసుల సొంతం అని, ప్రకృతి మాత బిడ్డలైన గిరిపుత్రులకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 9వ తేదీ నాడు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆ రోజు రాఖీ పండుగ ఉండటంవలన మంగళవారం అచ్చంపేటలో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు.ఆదివాసి మహిళలతో కలిసి ఆడి, పాడటం ఎంతో సంతోషాన్ని కలిగించిందని,ఎంత ఎత్తుకు ఎదిగినా ఆదివాసీ, గిరిజనులు మన అస్తిత్వం, మూలాలను మరచిపోకూడదని,ఒకప్పుడు చదువు లేదని, రాదని చెప్పిన స్థాయి నుంచి ఇప్పుడు నల్లమలలో ఆదివాసి విద్యార్థులు పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో సత్తా చాటుతున్నారని అన్నారు. ఆదివాసుల ఆహారం గురించి తప్పుగా మాట్లాడినవారు ఉన్నారని. కానీ ఇప్పుడు స్టార్ హొటళ్లలో ఆదివాసుల రొట్టె, అంబలి, సూప్లను ఆస్వాదిస్తున్నారని అన్నారు.ఆదివాసీ గిరిజనుల కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఎన్నో చేస్తున్నారని. ఎస్టీ విద్యార్థుల డైట్, కాస్మెటిక్ చార్జీలు పెంచారు. ఎస్టీ రైతులకు సోలార్ పవర్ అందిస్తున్నారు. బడ్జెట్లో ట్రైబల్ శాఖకు 15 వేల కోట్లు కేటాయించారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భదవత్ సంతోష్ , డీఎఫ్ఓ రోహిత్ గోపిడి , ఆర్డీవో మాధవి, మరియు ఆదివాసీ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : పిపి.సురేష్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్ :** ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నారాయణపేట కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్,చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి అన్నారు. నారా యణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి లీగల్ సర్వీసెస్ సంస్థచైర్మన్ బోయ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మంగళవారం నారాయణపేట జిల్లా దమరగిద్ద మండలంలో చాకలోనిపల్లె గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతిగౌడ్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాం గం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయం గా పొందుతారని తెలిపారు. అలాగే మాదక ద్రవ్యాల వాడకం ఒక ప్రమాదమైన వ్యసనము. ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గా ల్లో నడిపిస్తున్న దురలవా ట్లలో మాదక ద్రవ్యాల విని యోగం తీవ్రమైనది. ధూమ పానం, మద్యపానం వంటి వ్యసనాల కన్నా తీవ్రమైన ప్రభావకాలు. మాదక ద్రవ్యాల మత్తు మందులు పండించే వారు, వ్యాపారం చేసేవారు, కలిగివున్నవారు చట్టపరంగా కఠినంగా శిక్షార్హులు. మాద కద్రవ్యాలు మద్యానికి బానిస కావడం వ్యక్తులను మాత్రమే కాకుండా, వారితో సంబంధం ఉన్న వారందరి జీవితాన్ని, నైతికతను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందన్నారు. ప్రజలందరు సమానమే ఉన్న వాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా,ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతయా అవగాహ నా చేసారు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదలకు ఉచిత న్యాయాన్ని ప్రజల వద్దకు పొందవచ్చుఅన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయత్ సెక్రటరీ రమీజా బేగం, ఏఈఓ అజయ్ కుమార్, వెంకట్రాములు గౌడ్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్, పార లీగల్ వాలంటీర్, కృష్ణ వేణి, ఇందిరమ్మ, గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

## ఎం.ఈ.ఎఫ్ ఉద్యోగుల సహకారంతో హైదరాబాదులో జాంబవ భవన నిర్మాణం : గద్వాల కృష్ణ



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** ఎం.ఈ.ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు త్వరలో హైదరాబాద్ మహానగరంలో ఎం ఈఎఫ్ఇరు రాష్ట్రాల ఉద్యోగుల సహకారంతో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సేవలకు గుర్తుగా జాంబవ భవన నిర్మాణం చేపట్టబోతున్నామని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ తెలియజేశారు. రెండు తెలుగు రాష్ట్రాల ఎంఈఎఫ్ ఉద్యోగులు పద్మశ్రీ కృష్ణ మాదిగ సమాజానికి మరియు, సొంత వర్గానికి చేసిన సేవలకు గాను ప్రతి ఉద్యోగి తమ వంతు సహకారం అందించాలని ,అందులో భాగంగానే ఇరు రాష్ట్రాల్లో ఎం. ఈ. ఎఫ్ సభ్యత్వ నమోదు తో పాటు జాంబవ భవన నిర్మాణం కొరకు ఎం .ఈ. ఎఫ్ ఉద్యోగుల నుండి డొనేషన్స్ సేకరిస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోరెల్లి వెంకటయ్య ప్రధాన కార్యదర్శి సిరీన్ కుమార్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కేశపాగ కేశవులు మరియు గంధం భగవంతు పాల్గొన్నారు.

# పాలసీనాపై ఇజ్రాయిల్ యుద్ధం వెంటనే ఆపాలి : మహేష్



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** పాలస్తీనా పై ఇజ్రాయిల్ యుద్ధం వెంటనే ఆపాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్ డిమాండ్ చేశారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులకు వనపర్తి అంబేద్కర్ చౌక్ లో ప్లకార్డులు ధరించి నిరసన తెలిపారు. యుద్ధం వద్దు.. శాంతి ముద్దు, అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడారు. అమెరికా అండతో పాలస్తీనా పై నెతన్యహూ ప్రభుత్వం దాడులు చేస్తుందన్నారు. పిల్లలు వృద్దులు, డాక్టర్లు నర్సులు సిబ్బందిపై దాడుల్లో సుమారు 60000 మంది పాలస్తీనా వాసులు మరణించారన్నారు. యుద్ధం దేనికి పరిష్కారం చూపదన్నారు. ఆకలి పేదరికం వస్తువుల ధరలు నిరుద్యోగం పెరుగుతాయి అన్నారు. గజాలో చికిత్స కు అవసరమైన ఔషధాలు వస్తు సామాగ్రి కొరత ఏర్పడిందన్నారు. ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని యుద్ధాన్ని కోసం ఆపాలన్నారు. ప్రపంచ ప్రజలు పాలస్తీనా పక్షాన నిలబడాలన్నారు. రమేష్ ,గోపాలకృష్ణ, చందు ,వంశీ ,విష్ణు, నరేష్,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానాన్ని అందించే బండాగారం గ్రంథాలయాలు

### - ప్రభుత్వ డిగ్రీ కలశాల ప్రిన్సిపాల్ మెర్సీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** గ్రంథాలయం అనేది ఒక విషయ విజ్ఞానాన్ని అందించే బండాగారమని ప్రిన్సిపల్ డాక్టర్ మెర్సీ వసంత అన్నారు. మంగళవారం స్థానిక శ్రీ చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయం పై ఓరెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు పాఠశాల, కళాశాల, యూనివర్సిటీ మరియు వివిధ స్థాయిలలో వివిధ రూపాలలో చదువరులపై జ్ఞాన బిక్షను ప్రసాదిస్తూనే ఉంటాయి అని పేర్కొన్నారు. గ్రంథాలయాలు విద్యార్థులు నేర్చుకోవడానికి అద్భుతమైన, ఆలాదకరమైన వాతావరణాన్ని నిశ్శబ్దంతో, తగిన వసతులతో కూడిన ప్రశాంతమైన వాతావరణాన్ని అందిస్తాయని అన్నారు. గ్రంథాలయంలో పుస్తకాలు, మ్యాగ్జిన్లు, వ్యాస సూచీలు, గ్రంథ పట్టికలు, బిబిలోగ్రఫీ ఇండెక్స్ లు, వీడియోలు, మైక్రో ఫిలింలు, తాళపాత్ర గ్రంథాలు, ప్రాచీన చరిత్ర మ్యాపులు ,అరుదైన పురాతన గ్రంథాలు మొదలగు వేల కట్టలేని వనరులు కలిగి ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధ్యాపకులు ఉదయ కుమార్ అధ్యాపకులు ఏ భాస్కర్ రెడ్డి, జి శ్రీనివాస్, డాక్టర్ శంకర్ డాక్టర్ సేఫిక్ అహ్మద్ అశోక్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల స్థాయి టీఎల్ఎం ప్రదర్శన



**మాగనూరు మేజర్‌న్యూస్:** మండలంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో బుధవారం మండల స్థాయిలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టి (టిఎల్ఎం) ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి మురళీధర్ రెడ్డి మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఆయా పాఠశాలల నుంచి వివిధ రకాల ప్రాజెక్టు, సాధారణంగా చార్ట్‌లు, నమూనాలు, ఆటలు, పజిల్స్ మరియు ఇతర చేతితో తయారు చేసిన ఉపకరణాలు ఎంతో ఆకర్షణీయంగా ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. ఇవి విద్యార్థులో మెరుగైన సామర్థ్యాలు, నైపుణ్యాలు పెంపొందించేందుకు సహాయపడతాయన్నారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ సబ్జెక్టుల వారిగా ప్రదర్శన మరియు సాంగ్ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కావున మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు, ఏ ఏ పీ ఎస్ చైర్మన్ పాల్గొన్ని టీ ఎల్ ఎం మేళాను విజయవంతం చేయాలని కోరారు.

# నేటి నుండి శ్రీ గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలు







**వంగూరు మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ గెల్వాలాంబ మాత బ్రహ్మోత్సవాలు నేటి నుండి ఈ నెల 17వ తేదీ వరకు జరుపబడును. ప్రతి సంవత్సరం శ్రావణమాసం పంచమి నుండి సప్తమి వరకు శ్రీ గెలువలాంబ మాత జాతర ఉత్సవాలు నిర్వహించబడతాయి. 13వ తేదీ బుధవారం నజర్ బోనాలు వైశ్యుల బోనాలు బండ్లు తిరుగును. 14వ తేదీ గురువారం పద్మశాలి రెడ్ల గౌడ బోయ యాదవ కులస్తుల బోనాలు ఇతర గ్రామస్తుల బోనాలు బండ్లు తిరుగును. 15వ తేదీ శుక్రవారం తెలుగువారి బోనాలు బండ్లు తిరుగును. 16వ తేదీ శనివారం తెల్లవారుజామున 4 గంటలకు రథోత్సవము రాత్రికి శ్రీకృష్ణ జననము డోలారోహణము జరుపబడును. 17వ తేదీ ఆదివారం సాయంకాలం యాదవులచే ఉట్లు కొట్టబడును. అమ్మవారి విశిష్టత: అమ్మవారు వంగూరు మండల కేంద్రంలో కొలువుదీరడానికి కారణం పూర్వీకులు చెప్పిన చరిత్రఆధారంగా అమ్మవారు ఇక్కడ వెలియడానికి పూర్వము వంగూరు తాలూకాలో వేరే సంస్థానాధీశులు దండయాత్ర చేసి ఇక్కడి పశు సంపదను ధన ధాన్యమును దోచుకుని వెళ్ళిపోతుండగా ప్రజలంతా గెలువలాంబ మాతకు పూజలు చేసి మా పశు వులను ధన ధాన్యమును మాకు తిరిగి ఇప్పించాలని కోరగా అమ్మవారు తన అద్భుత శక్తితో ఆ పశువుల రూపురేఖలు నల్లవి తెల్లగా తెల్లవి నల్లగా బిల్ల కొమ్ములను పిల్ల కొమ్ములుగా మార్చడంతో సంస్థానాధీశు లు పశువులు సంపద మావి కాదని వారు నిర్ధారించుకొని అక్కడే వదిలి వెళ్లారని కథనం. దీనితో గెలవలాంబ అమ్మవారి పై ఈ ప్రాంత ప్రజలకు ప్రగాఢ విశ్వాసం ఏర్పడింది ఆ రోజు నుండి నేటి వరకు శ్రావణమాసం బహుళ పంచమి రోజు ప్రతి సంవత్సరము అమ్మవారికి పూజలు బోనాలు ఊరేగింపు ఆలయం చుట్టూ బండ్ల ప్రదక్షిణలు చేస్తున్నారు. శ్రీ గెలవలాంబ మాత జాతరకు ఈ ప్రాంతానికి చెందిన నాగర్ కర్నూల్ జిల్లాలోని భక్తులే కాకుండా హైదరాబాద్ నల్గొండ రంగారెడ్డి జిల్లాల నుండి వేల సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. అమ్మవారికి భక్తులు భక్తిశ్రద్ధలతో గండ దీపాలు ఒడి బియ్యాలు సమర్పించుకో వడంతోపాటు తలనీలాలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ఇచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాఅన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నకినమోని శేఖర్ తెలిపారు. అమ్మవారి బ్రహ్మోత్సవాలకు అందరి సహకారం ఉండాలన్నారు.

# తప్పు చేసినట్లు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం

- తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు
- కొత్తపల్లి ఇసుకతో ఎమ్మెల్యే అనిరుడ్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదు
- నల్లకుంటను భూకబ్జా నుంచి కాపాడింది అనిరుడ్ రెడ్డే
- చౌడూరులో నేను కొన్న భూమిపై బిఆర్ఎస్ నేతలు తప్పుడు ఫిర్యాదులు చేశారు
- రాజకీయాల కోసం తప్పుడు ఆరోపణలు చేస్తే కోర్టుకు ఈడ్చి పరువు నష్టం వేస్తా
- జిల్లా కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి దుశ్యంత్ రెడ్డి స్పష్టీకరణ



**మహబూబ్ నగర్ (జడ్చర్ల) మేజర్ న్యూస్:** జడ్చర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఈరోజు వరకు ఇసుక రవాణాలో ఎక్కడా జోక్యం చేసుకోలేదని,, నల్లకుంట చెరువును కబ్జాల నుండి కాపాడిందే అనిరుధ్ రెడ్డి అని, నవాబుపేట మండలం చౌదూరు లో కొనుగోలు చేసిన 4.18 గుంటల భూమిలో ఎలాంటి వివాదాలు లేకపోయినా తనపై తప్పుడు ఫిర్యాదులు చేసారని ఎమ్మెల్యే సోదరుడు మాజీ జిల్లా అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హయాంలో 30 ఏళ్లు వెనక్కి పోయిన జడ్చర్ల అభివృద్ధిని అనిరుధ్ రెడ్డి 30 ఏళ్లు ముందుకు తీసుకుపోయారని కితాబిచ్చారు. మరో ముప్పై ఏళ్ల పాటు అనిరుధ్ రెడ్డి ఎమ్మెల్యే కొనసాగాలని జడ్చర్ల ప్రజలు కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. జడ్చర్ల కేంద్రంలో జనంపల్లి దుష్యంత్ రెడ్డి ఈరోజు మీడియా సమావేశం నిర్వహించి, ఇటీవలి కాలంలో తనపై జరుగుతున్న అసత్య ప్రచారాలపై వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగానే దుష్యంత్ రెడ్డి మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గంలో తాను ఎప్పుడూ అవినీతికి పాల్పడలేదని, ఏ విషయంలోనూ తప్పు చేయలేదని స్పష్టంగా చెప్పగలనని అన్నారు. కొందరు టిఆర్ఎస్ (బిఆర్ఎస్) పార్టీకి చెందిన వ్యక్తులు స్వలాభం కోసం నాపై ఆధారంలేని ఆరోపణలు చేసి, బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. తప్పుడు ప్రచారాలు మూడు అంశాల ను గురించి తనపై తన సోదరుడు అనిరుధ్ రెడ్డి పై ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. దీనిలో మొదటి అంశం కొత్తపల్లి వాగు ఇసుక తరలింపు విషయం గూర్చి కొందరు, ఎమ్మెల్యే ప్రమేయంతో కొత్తపల్లి వాగు నుంచి ఇసుక తరలింపు జరుగుతోందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వాస్తవానికి కొత్తపల్లిలో ప్రైవేట్ పట్టా భూమిలో సంబంధిత యజమానులు మైనింగ్ డిపార్ట్మెంట్ నుండి అనుమతి పొంది, జిల్లా కలెక్టర్ ద్వారా %చీజు% తీసుకొని పూర్తిగా లీగల్‌గా ఇసుక తరలింపు చేయడం జరిగిందని చెప్పారు.ఇది ప్రైవేట్ భూమి ఎమ్మెల్యేకి ఏ విధమైన సంబంధం లేదని దుష్యంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రెండవది జడ్చర్ల నల్లకుంట భూకబ్జా ఆరోపణ,జడ్చర్లలో నల్లకుంట ఎక్కడుందో తనకు తెలియదని, దానితో తనకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, ఎమ్మెల్యే అయిన రెండు నెలల్లోనే నల్లకుంట భూకబ్జా విషయంపై కలెక్టర్‌కి లేఖ రాసి చర్యలు కోరారని, అధికారులు నోటీసులు జారీ చేయగా కబ్జాదారులు కోర్టుకు వెళ్లారని చెప్పారు. కోర్టు ఆదేశాలు వారికి వ్యాయతిరేకంగా రావడంతో అధికారులతో ఒక కమిటీ వేసి నల్లకుంట ఎఫ్టీఎల్‌లో కబ్జాచేసినకట్టిన ప్రహరీ గోడలు తొలగించారని, ఈ వ్యవహారానికి తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన వివరించారు. మూడవ అంశం భూమి వివాదం మరియు ప్రాణహాని ఫిర్యాదు,నా కంపెనీ గ్లోబలైన్ హాస్పిటలిటీ %హ్రూ జూక్% కంపెనీ పేరిట, సర్వే నెంబర్ల ప్రకారం 4.18 గుంటల భూమిని చట్టబద్ధంగా కొనుగోలు చేశానని,ఈ భూమికి పక్కన హైదరాబాద్ రైతులు 8 ఎకరాల భూమి కొనుగోలు చేశారు, ఈ రెండుట భూముల సర్వే నెంబర్లు ఒక్కటే లేవని చెప్పారు. దాని యొక్క ప్రహరీని చౌదూరు గ్రామానికి చెందిన బావిని శ్రీనివాసులు, బావిని రాజు, బావిని జనార్దన్ , బావిని ఓంనాథ్, బిజ్జిలి మధు, బిజ్జిలి చంద్రయ్య, బిజ్జిలి శీను, బిజ్జిలి కృష్ణయ్య తొలగించినందుకు వారిపై రైతులు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ విషయంగా తనపై ఎలాంటి ఆరోపణలూ లేవని, కానీ కొందరు దురుద్దేశపూర్వకంగా జిల్లా ఎస్పీ, %ఇ×+, ౧=జ% వద్ద తన వల్ల ప్రాణహాని ఉందంటూ ఫిర్యాదు చేశారని తెలిపారు. దీనిపై ఏ అధికారి విచారణకు పిలిచినా తాను హాజరుకాగలనని, ఈ 4.18 గుంటల భూమి విషయంలో తాను ఏదైనా తప్పు చేసినట్లు తేలితే, దానిని ప్రభుత్వానికి ఉచితంగా రాసి ఇచ్చేస్తాను" అని సవాల్ చేసారు.. ఇది ముమ్మాటికి రాజకీయ కుట్ర ప్రయత్నం, ఈ తప్పుడు ప్రచారాల వెనుక ఉన్నది బిఆర్ఎస్ నేతల కుట్రే, ఎమ్మెల్యేని, నన్ను రాజకీయంగా దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో ఈ అపప్రథలు పుట్టిస్తున్నారన్నారు. ప్రజలు నిజానిజాలు అర్థం చేసుకుంటారని ఆశాభావంవ్యక్తం చేశారు.

## పాటశాల అభివృద్ధికి తనవంతు కృషి

- యాజమాన్యం కోరిక మేరకు బ్లూటూత్ స్పీకర్ అందజేత
- కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నీలం శేఖర్



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట మండలంలోని సింగారం గ్రామ పాటశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామని అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నీలం శేఖర్ యాదవ్ తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ గత సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సింగారం గ్రామంలోనీ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పాటశాల హెచ్ఎం శివ గ్రామ ప్రజల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అందులో భాగంగానే మొదటగా బ్లూటూత్ స్పీకర్ అత్యవసరం అని తెలుసుకున్న అదే గ్రామానికి చెంది అదే పాటశాలలో చదువుకున్న నీలం శేఖర్ వచ్చే పంద్రాగస్టు వరకు బ్లూటూత్ స్పీకర్ అందజేస్తా అని హామీ ఇవ్వడం జరిగింది అందులో భాగంగానే ఇచ్చిన మాట ప్రకారం వెంబడే స్పందించి ఈరోజు మంగళవారం నాడు పాటశాల యాజయమాన్యానికి బ్లూటూత్ స్పీకర్‌ను గ్రామ ప్రజల సమక్షంలో అందజేయడం జరిగింది ఇచ్చిన మాట నిలుపుకున్న శేఖర్ ను పాటశాల సిబ్బంది గ్రామస్తులు అభినందించారు అనంతరం శేఖర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో పాటశాల అభివృద్ధికి కావలసిన అన్ని సమస్యలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో హెచ్ఎం శివ పాటశాల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎర్ర సత్యం 30వ వర్ధంతి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే దివంగత ఎర్ర సత్యం 30వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలోని ఎర్ర సత్యం చౌరస్తాలో సింగిల్ విండో చైర్మన్ మాడెమోని నరసింహులు ఆధ్వర్యంలో మండల పరిధిలోని మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ఎర్ర సత్యం అభిమానులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఎర్ర సత్యం విగ్రహానికి పూలమాలలు సమర్పించి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ కర్రోల్ల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్, ప్రతాప్, యన్మన్ గండ్ల లక్ష్మయ్య,మాజీ కో-ఆప్షన్ మెంబర్ తాహేర్, గండు చెన్నయ్య,మెండె అంజయ్య, బిక్కుమల్ల శ్రీరాములు, చలం, బ్యాంగి రవీందర్, రాజు నాయక్, మాడెమోని రాజు,టీచర్ అశోక్,గండు తిరుపతయ్య, పండ్ల నర్సింహులు,చిర్ర నరసింహులు, నరసింహులు యాదవ్, అధిక సంఖ్యలో యువత,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేద ప్రజల ఆరాధ్య దైవం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మోడల శ్రీనివాస్ సాగర్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే , బీసీ బిడ్డ ఎర్ర సత్యం 30 వర్ధంతి సందర్భంగా వివిధ బిసి కుల సంఘ నాయకులు మరియు విద్యార్థి సంఘ నాయకులతో కలిసి మంగళవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప పాల్గొన్నారు.



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** స్వర్గీయ ఎమ్మెల్యే ఎర్ర సత్యం అణచివేత నుంచి ఆవిర్భవించిన అగ్నిపర్వతం అని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డా. రాచాల యుగంధర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన వర్ధంతి సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, నాయకులు చెలిమిల్ల రామన్ గౌడ్, మ్యాదరి రాజు, యశ్వంత్,జనార్దన్ గౌడ్, రాజు గౌడ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం వర్ధంతిని నారాయణపేట జిల్లా కేంద్రంలో మంగళవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సెంటర్ చౌక్,సత్యనారాయణ స్వామి చౌరస్తాలో ఎర్ర సత్యం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ఎర్ర సత్యం బిసి బడుగు వర్గాల ప్రజలకు,ముదిరాజ్ ల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు.ఆయన ఆశయాలను అందరం కలిసి ముందుకు తీసుకుపోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజ్ సరాఫ్,పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, నాయకులు అపి రెడ్డిపల్లి రాము,కే.ఓం ప్రకాష్,కె.భీమయ్య,పళ్ల వెంకట్రాములు, అశోక్, వెంకట్ రాములు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల బిడ్డ ముదిరాజ్ ఆణి ముత్యం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే కీ.శే.ఎర్ర సత్యం 30వ వర్ధంతి సందర్భంగా మంగళవారం దామరగిద్ద మండల కేంద్రం లో ముదిరాజ్ మండల అధ్యక్షులు మొగులప్ప ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు ,ఉపాధ్యక్షులు జలప్ప మరియు ముదిరాజ్ పెద్దలు మాజీ ప్రజా ప్రతి నిధులు ,ప్రజలు పాల్గొన్నారు.

## ఓటు దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి మద్దతుగా నిలుద్దాం ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఓటు దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన ఉద్యమానికి మద్దతుగా నిలుద్దామని నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట తాలూకా ఐఎన్టీయూసీ అధ్యక్షుడు మహబూబ్ అలీ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున దొంగ ఓట్లకు శ్రీకారం చుట్టారు దీన్ని గమనించిన అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఎన్నికల అధికారులను ప్రశ్నించడం అడగడం జరుగుతుందని, సోమవారం నిరసనల ద్వారా రాష్ట్రాలోకోల ద్వారా ప్రజాస్వామిక బద్ధంగా ప్రజల పక్షాన ఈ నిలువు దోపిడిని అరికట్టమని ఎన్నికల అధికారులకు మొరపెట్టుకుంటున్న సందర్భంగా జరిగిన నిరసన ర్యాలీలో 300 మంది ఎంపీలు గలము విప్పి నిరసన తెలుపుతున్న సందర్భంగా అగ్ర నాయకులు రాహుల్ గాంధీని, ప్రియాంక గాంధీ ని పార్లమెంటు సభ్యులు విప్పుని అరెస్టు చేయడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎన్నికల అధికారి పైన బాధ్యత ఉందని నిజంగా అలాంటిది లేదు అన్నది చూయించండి లేదా ఉంటే తప్పు జరిగి ఉంటే ఆ తప్పును సమరించుతాం తప్పకుండా సరి చేస్తాం అని చెప్పాలని, బాధ్యత ప్రజలకు తెలియాలి కాబట్టి అచ్చంపేట ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సూచన మేరకుఅచ్చంపేట ఐఎన్టీయూసీ రాహుల్ గాంధీకి మద్దతుగా ఐ ఎన్ టి యు సి నిలుస్తుంది అన్నారు.

## మహిళా శిశు సంక్షేమం శాఖ వారి గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం




**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్ హాజరై మాట్లాడుతూ బాలలందరు శ్వేతాయుత వాతావరణం లో పెరగాలని, చిన్న వయస్సులో పెళ్లిలు చేయడం చట్ట రీత్యా నేరమని, బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే సమస్యలు, నష్టాలు గురించి అవగాహన కల్పించారు, మరియు బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని అందుకే పిల్లలను బడికి క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా చేయాలని తల్లితండ్రులకు సూచించారు.బాలలపై ఏవిధమైన వేధింపులు, అకృత్యాలు, హింస జరగకుండా ఉండటంతో పాటు పిల్లలంతా ఆనందంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత తల్లితండ్రులు మీద మరియు బాలల పరిరక్షణ కమిటీ మీద ఉందని అన్నారు. మరియు బాల్య వివాహాలు, బాల కార్మికులు మరియు బాలల పై జరిగే శారీరక, మనషిక మరియు లైంగిక వేదింపులు నుండి రక్షణకై చైత్యనం అవ్వాలని మరియు ఇట్టి సమాచారాన్ని 1098 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీతమ్మ, పంచాయతీ కార్యదర్శి విజయ రామారావు, ఉమెన్ హబ్ సిబ్బంది చిట్టెమ్మ, చైల్డ్ లైన్ సిబ్బంది కళావతి, స్కూల్ టీచర్ కృష్ణ, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, బాలలు పాల్గొన్నారు.

## టిఎల్ఎంమేళను జయప్రదం చేయాలి



తెలకపల్లి మేజర్ న్యూస్ : ఈనెల 20న తెలకపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో ఈనెల 20న నిర్వహించే టి.ఎల్.ఎమ్ మేళాను జయప్రదం చేయాలని ఎంఈఓ శ్రీనివాసరెడ్డి కోరారు. ఎమ్మార్సీలో మంగళవారం ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు గణితం ఇంగ్లిషు పరిసరాల పరిజ్ఞానం గురించి అన్ని పాఠశాల నుంచి ప్రదర్శన ప్రయోగాలను సమర్పించాల్సిన అవసరం ఉన్నదన్నారు. వివిధ అంశాలపై అవగాహన చేశారు. ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం వడ్డించడం లేదని విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసిన విద్యార్థులు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల మన్నపురం మరియు మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలను రోజువారి మానిటరింగ్ లో భాగంగా మండల విద్యాశాఖ అధికారి రవీంద్రబాబు సందర్శించడం జరిగింది. సందర్శనలో భాగంగా మన్నాపురం పాఠశాలలో మధ్యాహ్న భోజనమునకు సంబంధించిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. అలాగే వంటకు ఉపయోగించే బియ్యమును తనిఖీ చేసి వండేటప్పుడు బియ్యంలో ఎటువంటి రాళ్లు పురుగులు లేకుండా మరియు మెనూలో ఎలా ఉందో అలా ఆహార పదార్థాలను వండాలని అలాగే వారానికి మూడు గుడ్లు కచ్చితంగా విద్యార్థులకు పెట్టాలని చెప్పడం జరిగింది. ఈ విషయంలో కొంతమంది తరగతి విద్యార్థులు విద్యాశాఖ అధికారికి రెండు రోజులే వారంలో గుడ్లు పెడుతున్నారు కానీ మూడు రోజులు మాత్రం పెట్టడం లేదు అని ఫిర్యాదు చేయగా ఎంఈఓ వంటవారికి వారానికి మూడు గుడ్లు విద్యార్థులకు అందజేయాలని సూచించడం జరిగింది. అలాగే పాఠశాల ఆవరణలో ఉన్న మురుగునీరును మరియు చెత్తాచెదారాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రధానోపాధ్యాయులకి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఆర్పి నర్సింలు కూడా వెంట ఉన్నారు.

## ఘనంగా సీతారాం ఏచూరి జయంతి.
## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు.



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం సిపిఎం పార్టీ అఖిల భారత మాజీ కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి 73వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు ఏపీ.మల్లయ్య పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు మాట్లాడుతూ అగ్రవర్ణంలో పుట్టి ఉన్నత చదువులు అభ్యసించి సమాజంలో ఉన్నటువంటి ఆర్థిక దోపిడి సామాజిక అణచివేత కుల వివక్షత లాంటి రుగ్మతల రూపుమాపటం కోసం మార్క్సిజం తప్ప వేరే మార్గం లేదని నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప సిద్ధాంతకర్త ఆచరణ వాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సురేష్, జగన్ ,చంద్రయ్య, జంగయ్య ,మహేష్ ,శ్రీనివాసులు, మల్లేష్ ,తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



**గండీడ్ మేజర్ న్యూస్:** విద్యార్థులకు అందించే భోజనం మెనూ ప్రకారం నాణ్యతతో అందించాలని గండీడ్ మండలం స్పెషల్ ఆఫీసర్ సంజీవ్ కుమార్ అన్నారు.మంగళవారం గండీడ్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు.కిచెన్, స్టోర్ రూమ్ లో కూరగాయలు, బియ్యాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.అనంతరం మినీ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరిచంద్ర రెడ్డి, ఎంఈఓ జనార్దన్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## విద్యుత్ షాక్ కు గురై నాలుగు పశువులు మృత్యువాత



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బాడిగదిన్నె గ్రామంలో మంగళవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై నాలుగు పశువులు మృత్యువాత పడ్డాయి. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు నేలపై పడి వున్న విద్యుత్ తీగలను తగిలి నాలుగు పశువులలో రెండు పశువులు బైరపోగు చిన్న బొజ్జన్నవి కాగా, మరో రెండు పశువులు మొలకల ఆనందం కు చెందినవిగా బాధితులు తెలిపారు. వాటిని రక్షించబోయే తరుణంలో ప్రమాదవశాత్తు మొలకల ఆనందం తండ్రి బాలస్వామికి చేతులు స్వల్పంగా కాలాయని వారు తెలిపారు. ఇట్టి విషయాన్ని బాధిత రైతులు మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడారు. బాధిత రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన భరోసా కల్పించారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు




**తెలకపల్లి మేజర్‌న్యూస్:** తెలకపల్లిమండల కేంద్రంలో మంగళవారం ఉదయం బిజెపి నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టుచేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. పెద్దమ్మ గుడిని ఉంచిన సంఘటనపై వీహెచ్పీ పిలుపుమేరకు చలో హైదరాబాదు వెళ్తుండగా తెలకపల్లి బస్టాండ్‌లో అడ్డుకొని అరెస్టు చేశారు, పోలీసుల అరెస్టును బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు, అనంతరం వ్యక్తిగత పూచి కత్తుపై వారిని విడుదల చేశామని హెడ్ కానిస్టేబుల్ సురేందర్ తెలిపారు, బిజెపి మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, నాయకులు బాబు సాగర్, రాముడు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులు ముందస్తు అరెస్టు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** బంజారాహిల్స్‌లోని పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా ధ్వంసం చేసిందని ఆరోపిస్తూ, హిందూ సంఘాల పిలుపు మేరకు గుడి పునర్నిర్మాణం కోసం హైదరాబాద్‌కు వెళ్తున్న ఉప్పునుంతల మండల బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సంఘటన కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ దేవాలయాలను ధ్వంసం చేస్తూ, దేవాలయాల వద్ద దోపిడీకి పాల్పడుతోందని ఆరోపించారు. "హిందూ దేవాలయాలను కూల్చే కాంగ్రెస్ పార్టీకి హిందువుల ఓట్లు అడిగే హక్కు లేదు," అని నాయకులు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు హిందువులు గట్టి గుణపాఠం చెప్పాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. పెద్దమ్మ తల్లి దేవాలయ ధ్వంసం విషయంలో తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, దేవాలయ పునర్నిర్మాణం కోసం తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. అరెస్టయిన నాయకుల్లో మండల ఉపాధ్యక్షుడు శివశంకర్, సోషల్ మీడియా కన్వీనర్ రాజు ముదిరాజ్, మధనగుల సైదులు, బూత్ అధ్యక్షుడు బత్తుల జగన్, మదనగుల మధు, మేకల శివ ఉన్నారు.

## రైతు బీమా నమోదు ఇవాళ్టితో తుది గడువు

**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని అర్హత కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ నాయక్ సూచించారు. రైతు ప్రమాద భరితంగా లేదా సహజ మరణం పొందిన భీమా కలిగిన రైతులకు ప్రభుత్వం ద్వారా 500000 లక్షలు పొందవచ్చని పేర్కొన్నారు. భూభారతిలో నమోదైన, 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, నామినీ ఆధార్ కార్డుతో ఒరిజినల్ మరియు జిరాక్సుతో స్వయంగా రైతు హాజరై స్థానిక క్లస్టర్‌లలోని రైతు వేదిక వద్ద ఏఈఓల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
## డి.ఎస్.పి శ్రీనివాస్



**కోడేరు, మేజర్ న్యూస్:** మండలంలోని ప్రతి గ్రామంలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి డీఎస్పీ శ్రీనివాస్ మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో విలేకరులతో మాట్లాడారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో ఎప్పుడు ఎక్కడ ఎలాంటి సంఘటన జరిగినా సీసీ కెమెరాల ఆధారంగా నేరస్తులను త్వరగా గుర్తించేందుకు వీలుంటదని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో గొడవలు జరగకుండా శాంతిభద్రతలు నెలకొల్పుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా పేకాట, కోడి పందేలు నిర్వహించినట్టయితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మహేష్, ఎస్సై జగదీశ్వర్ ఉన్నారు.

## యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దు
## ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ జే. వెంకట్ రెడ్డి తెలిపారు. యూత్ ఆఫ్ భారత్ ఫౌండేషన్, స్వామి వివేకానంద సేవ బృందం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని వైఆర్‌ఎం డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు, విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవలో ముందుండి ఆదర్శంగా నిలవాలని సిఐ సూచించారు. విద్యార్థులు ఒక లక్ష్యంతో శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎక్సైజ్ సిఐ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సదానందం గౌడ్, అధ్యాపకులు యాదగిరి, బాలరాజ్, ప్రభాకర్, స్వామి వివేకానంద సేవ బృందం సభ్యులు లక్ష్మీ నరసింహ, హర్షిత్ తదితరులు ఉన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం
## అందించిన అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో మృతి చెందిన నేనావత్ లీలాబాయి మృతి కుటుంబానికి ఎంతో తీరని దుఃఖాన్ని మిగిల్చిందని సర్పంచ్ సేవ్య నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజాపూర్ మండల కేంద్రం కుట్టినపల్లి గ్రామపంచాయతీలోని బోడ గుట్ట తండాకు చెందిన లీలాబాయి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే బీఆర్ఎస్ యువ నాయకులు చించోడు అభిమన్య రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయాలని పిలుపునిచ్చిన వెంటనే మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టా నాయక్ రమేష్ దీక్ష నాయక్ మల్లేష్ విజ్జు శంకర్ సంతోష్ వాళ్ళ రాజు, తండావాసులు, అభిమన్యు రెడ్డి యువసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎర్ర కాలువ ఉప్పొంగి ఆలయంలోకి చేరిన నీరు





**మూసాపేట మేజర్‌న్యూస్:** గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల కేంద్రమైన మూసాపేట చౌటచెరువు అలుగు పారడంతో ఎర్రకాలువ ద్వారా కొమిరెడ్డిపల్లి, పొన్నకల్, రాచాల చెరువులను నింపేందుకు అప్పట్లో ఏర్పాటు చేశారు. గత మూడేళ్లుగా ఎర్ర కాలువ మరమ్మతులు చేపట్టకపోవడంతో చౌటచెరువు నుండి అలుగు పారు తున్న నీరు ఎర్ర కాలువ ద్వారా వెళ్లలేక మూసాపేట శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలోకి నీరు చేరి భక్తులకు ఇబ్బందిగా మారింది గత సంవత్సరం కూడా ఇదే మాదిరిగా నీరు చేరి విగ్రహాలు మునిగిన సంఘటనలు చోటు చేసుకున్నాయి ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఎర్రకాలువ మరమ్మతు పనులు చేపట్టాలని మూసాపేట గ్రామస్తులు కోరుతున్నారు.

## అలుగు పారుతున్న సాలార్ నగర్ ప్రాజెక్టు



**గండీడ్ మేజర్ న్యూస్:** నాలుగు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షానికి గండీడ్ మండలంలోని సాలార్ నగర్ ప్రాజెక్టు పూర్తిగా నిండి అలుగు పారుతుంది. సాలార్ నగర్ ప్రాజెక్టు నిండడంతో ప్రాజెక్టు కింద పంట సాగు చేసుకునే రైతులు హర్షం వ్యక్తం చేశారు. పరిసర గ్రామాల ప్రజలు ప్రాజెక్టును చూసేందుకు పెద్ద సంఖ్యలో వస్తున్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే కఠినచర్యలు తప్పవు
## - యాంటీ ర్యాగింగ్ వారోత్సవాలు




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు నుంచి 12 నుంచి 18 వరకు ర్యాగింగ్ వారోత్సవాలనుమంగళవారం కళాశాలలో ప్రారంభించారు. ఆగస్టు 12 మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ర్యాగింగ్ ఉండకూడదని ర్యాగింగ్ చేస్తే కఠినమైన చర్యలు ఉంటాయని ఎవరైతే ర్యాగింగ్ పాల్పడతారో వారికి కఠినమైన శిక్షలు ఉంటాయన్నారు. కళాశాలలో ఎక్కడ కూడా ర్యాగింగ్ లేదు. కళాశాలలో మంచిగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు పొందాలని మనస్ఫూర్తిగా మీరంతా క్రమశిక్షణ కలిగి ఉండాలని, ర్యాగింగ్‌కు పాల్పడకుండా ఉండాలని ప్రొఫెసర్ వి.రాజేంద్రప్రసాద్ విద్యార్థులు తెలియజేశారు. అదేవిధంగా యాంటీ ర్యాగింగ్ పైన వివిధ యాంటీ ర్యాగింగ్ సభ్యులు యాంటీ ర్యాగింగ్ పైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మానురాధ, ఐ క్యూ ఏ సి ఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి, యాంటీ ర్యాగింగ్ కమిటీ కన్వీనర్ డాక్టర్ ఉషా లక్ష్మి, యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ కేశవర్ధన్ గౌడ్, ఇమ్మానియేల్ కార్యక్రమంలో మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భైరవ చెరువు నీటి కోసం
## ఎంఎల్‌ఏకు వినతి పత్రం అందజేసిన రైతులు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధి లోని కందూరు భైరవ చెరువు నీటిని వదలాలని కోరుతూ సోమవారం ఆయకట్టు రైతులు దేవరకద్రలో స్థానిక శాసనసభ్యుడు జి. మధుసూదన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఎంఎల్ఏ ను కలిసిన వారిలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు నాగిరెడ్డి, కొత్త చంద్రయ్య, గ్రామ రైతులు గొల్ల బుడ్డన్న, వొళ్లూరు కాషన్న, బాల సత్యన్న,బాలబుచ్చన్న, సోమ విష్ణు, పెద్ద బిక్కు వొళ్లూరు నాగన్న, బాల శివాజీ, బాల అంజన్న, జనిగే శివ, జనిగే లక్ష్మయ్య, పిల్లి మల్లేష్, రంగం బాలస్వామి, హరిజన్ నాగరాజు, మద్ద పాపన్న,మద్ద లక్ష్మయ్య, బోయదుర్గన్న, ముచర్ల కృష్ణయ్య, నక్క బాలస్వామి,పిల్లి శ్రీను,పిల్లి బాలప్ప, బాలయ్య యాదవ్,చిన్న వెంకటయ్య, మద్దిగట్ల ఆశన్న, వెంకటయ్య లు ఉన్నారు.

## వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పనిసరి : ఏ ఎస్సై ఆంజనేయులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వాహనాలకు నెంబర్ ప్లేట్లు తప్పని సరి ఉండాలనీ నారాయణపేట ఏ ఎస్సై.ఆంజనేయులు అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణ పేట జిల్లా కేంద్రం సింగారం చౌరస్తాలో నారాయణపేట పోలీసులు ముమ్మరంగా వాహనాలు తనిఖీలు నిర్వహించి సరైన పత్రాలు లేని, రహదారి భద్రతా నియమాలు పాటించని వాహనదారులకు జరిమానాలు విధిస్తూ వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పనిసరి ఉండాలని, లేనియెడల వెంటనే వేయించుకోవాలని తెలిపారు. నెంబర్ ప్లేట్ పై స్పష్టంగా వాహనం రిజిస్ట్రేషన్ నెంబర్ ఉండాలని, ఫ్యాన్సీ అక్షరాలు, చిన్న సైజు అక్షరాలు, స్టిక్కర్లు, డిజైన్లు వాడరాదు అని నెంబర్ స్పష్టంగా కనిపించేలా ఉండాలని తెలిపారు. నెంబర్ ప్లేట్ లేకుండా లేదా తప్పుగా మార్చిన వాహనాలను గుర్తించిన పక్షంలో మోటార్ వాహన చట్ట ప్రకారం జరిమానాలు విధించబడతాయని తెలిపారు. అలాగే అనుమానాస్పద వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నెంబర్ ప్లేట్ లేకుంటే దొంగతనాలు చేయడానికి అవకాశం ఉంటుందని కావున తప్పకుండా వాహనదారులు నెంబర్ ప్లేట్ వేసుకోవాలని సూచించారు. నెంబర్ ప్లేట్ సరిగ్గా పెట్టండి చట్టాన్ని గౌరవించండి, నెంబర్ ప్లేట్ మీ వాహనానికి గుర్తింపు పత్రం అని గుర్తించుకోవాలని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించి పోలీసులకు సహకరించాలని తెలిపారు. ఈ వాహనాల తనిఖీల్లో నారాయణపేట పోలీసులు నరసింహ, సుధాకర్, స్పెషల్ పార్టీ పోలీసులు తది తరులు పాల్గొన్నారు.

## వసతి గృహ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి. -సీఐటీయూ నాయకుల డిమాండ్.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా లోని ఎస్సీ వసతి గృహ కార్మికులకు 10 నెలలు, బీసీ వసతి గృహ కార్మికులకు 6 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, మంగళవారం వసతి గృహ కార్మికులు హైదరాబాదులోని ప్రజా భవన్ లో సీఐటీయు ఆధ్వర్యంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మధు మాట్లాడుతూ... జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎస్సీ,బీసీ, వసతి గృహ కార్మికులకు నెలల తరబడి వేతనాలు పెండింగ్ లో ఉండటం వల్ల, కార్మికులు వారి కుటుంబ పోషణకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఏజెన్సీలు కార్మికుల ఖాతాలలో పిఎఫ్ ను సక్రమంగా జమ చేయడం లేదని,వసతి గృహాలలో పని చేస్తున్న కార్మికులందరిని వెంటనే పర్మినెంట్ చేయాలని, పర్మినెంట్ చేసేంతవరకు కనీస వేతనం 26వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.వసతి గృహ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కార్మికులను నియమించకపోవడం వల్ల అదనపు పనిభారాలతో కార్మికులు అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కావున వసతి గృహ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనంగా కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేసి పిఎఫ్ సక్రమంగా అమలు చేయకపోతే కార్మికులను కలుపుకొని ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం కమిషనర్ కార్యాలయంలో ఏడీ సుబ్బలక్ష్మి కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ కార్మికుల సంఘం (సీఐటీయు అనుబంధం)జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంజిత్, ఆనందరాజు, కమిటీ సభ్యులు జయకర్, దావీదు, అనిల్ పాల్గొన్నారు.

## పాముకాటుకు విద్యార్థిని మృతి



**మూసాపేట మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నందిపేట గ్రామంలో పాము కాటుకు గురై నాలుగో తరగతి చదువుతున్న గౌతమి( 10 )అనే విద్యార్థిని మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి ఇంట్లో నిద్రించే సమయానికి గౌతమి వాంతులు చేసుకోవడంతో కుటుంబ సభ్యులు జ్వరం అనుకొని మాత్రలు వేశారు. ఉదయం లేచి చూడగా విద్యార్థిని కదలకుండా ఉండడంతో వెంటనే ఆటో ద్వారా దేవరకద్ర కు తీసుకెళ్లారు అక్కడి నుండి అంబులెన్స్ ద్వారా జిల్లా ఆసుపత్రికి తరలించారు .అప్పటికే మృతి చెందిందని డాక్టర్లు పరిశీలించగా పాము కాటుకు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గత సంవత్సరం మృతురాలి నానమ్మ పాము కాటుకు గురై మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు విద్యార్థిని గౌతమి మృతి చెందడంతో నందిపేట గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి తల్లిదండ్రులైన ఆంజనేయులు సుజాత రోదనలు ఇంత కావు

## దేశం,రాష్ట్రం కోసం పోరాడిన ఘన చరిత్ర ఏఐఎస్ఎఫ్ సొంతం: రమేశ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** దేశ ప్రజల స్వాతంత్ర్యం కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఘన చరిత్ర ఏఐఎస్ఎఫ్ సొంతమని ఏఐఎస్ఎఫ్ వనపర్తి జిల్లా ఇంచార్జ్ నరేష్ అన్నారు. వనపర్తి అంబేద్కర్ చౌక్ లో ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినం ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ అరుణ పతాకాన్ని రమేష్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ఇంచార్జ్ రమేష్, మాజీ విద్యార్థినేత గోపాలకృష్ణ మాట్లాడారు. 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ లక్నో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించింది అన్నారు. నేటికీ 90 వసంతాలు గడిచిందన్నారు. విద్యార్థుల హక్కుల కోసం దేశ స్వాతంత్రం కోసం ఏఐఎస్ఎఫ్ ఆనాడు పోరాడిందన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన చరిత్ర, 90 వసంతాల సుదీర్ఘ ప్రయాణం దేశంలో మరే విద్యార్థి సంఘానికి లేదన్నారు. ఏఐఎస్ఎఫ్ మొదటి మహాసభకు స్వాతంత్ర సమరయోధుడు మహమ్మదల్లి జిన్న అధ్యక్షతన జరిగిందన్నారు. ఐకే గుజ్రాల్, అటల్ బిహారీ వాజ్పేయ్ వంటి ప్రధాన మంత్రులు ఏఐఎస్ఎఫ్ లో రాజకీయ ఓనమాలు దిద్దిన వారేనని, దేశంలో ఎంతోమంది ముఖ్యమంత్రులు మంత్రులు అయ్యారన్నారు. దేశానికి అందించ స్వాతంత్రానంతరం ప్రభుత్వ విద్య పరిరక్షణ, విద్యార్థుల సంక్షేమం, విద్యాసంస్థల్లో మౌలిక వసతులు, విద్యార్థుల దోపిడీకి వ్యతిరేకంగా నిరంతర పోరాటాలు కొనసాగిస్తూ వస్తుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఏఐఎస్ఎఫ్ ఉద్యమించి తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిందన్నారు. కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని విద్యార్థులకు ఇవ్వవలసిన రూ. 8000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వలేదన్నారు, వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వ పాఠశాలలు హాస్టళ్లను పెంచాలన్నారు. ఫీజులను నియంత్రించాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, తాలూకా కార్యదర్శి వంశీ,మాజీ విద్యార్థి నేతలు లక్ష్మీనారాయణ, మహేష్, చందు, విష్ణు, శివ యాదవ్, చరణ్, నరేష్, బన్నీ, సాయి చరణ్, అశోక్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## లోపభూయిష్ట విద్యా విధానంతో విద్యార్థుల భవితవ్యం వినాశనం

**- ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.**



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** దేశంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లోపభూయిష్ట నూతన విద్యా విధానంతో దేశ విద్యార్థుల భవితవ్యం వినాశనం విధ్వంసం అవుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్ ధ్వజమెత్తారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 90వ వ్యవస్థాపక దినోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్ ఆవిష్కరించారు. ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుక సభలో బి. బాలకిషన్ మాట్లాడుతూ:-కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యారంగంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు.స్థూల జాతీయ ఆదాయ బడ్జెట్ కేటాయింపుల్లో విద్యారంగం పట్ల తీవ్రమైన అన్యాయం గురి చేస్తున్నారని అన్నారు. దీని పర్యావసరంగా విద్యాలయాలు సమస్యలకు నిలయాలుగా మారి పేదలకు ప్రభుత్వ విద్య అందని ద్రాక్షగా మారిందని అన్నారు. విద్యారంగంలో నూతన సంస్కరణల పేరుతో విద్యను కాషాయకరణ చేస్తూ విద్యార్థి దశనుండే విష బీజాలు నాటే విధంగా కాషాయకరణకు పూనుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగం అభివృద్ధికి యూనివర్సిటీల అభ్యున్నతికి కృషి చేయాలని, విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్షిప్స్, సొంత భవనాలు,ఖాళీ పోస్టుల భర్తీ లాంటి మౌలిక వసతులపై దృష్టి సారించాలని,కాంటింజెన్సీ నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి బి.పరమేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ,ఏఐఎస్ఎఫ్ దేశంలోనే తొలి విద్యార్థి సంఘం అని బ్రిటిష్ పాలకుల చెరనుంచి దేశానికి స్వేచ్ఛ స్వాతంత్ర ఆకాంక్షతో 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ లక్నో నగరంలోని బెనారస్ విశ్వవిద్యాలయంలో ఏఐఎస్ఎఫ్ పురుడు పోసుకున్నదని నాటినుండి నేటి వరకు దేశం కోసం ఎంతోమంది విద్యార్థి వీరులను భరత గడ్డకు రక్తార్పాన చేసిన చరిత్ర ఏఐఎస్ఎఫ్ దని కొనియాడారు. విద్యారంగంలో మనువాద అస్తిత్వాన్ని మళ్లీ చొప్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని దీనిని విద్యార్థులకు తిప్పి కొట్టాలని, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకొని సమాజంలోని వివిధ అసమానతల రుగ్మతలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.సురేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్, జిల్లా నాయకులు దినకర్ ,రవీందర్ బాబు ,నితిన్ కుమార్ ,యశ్వంత్ పాల్గొన్నారు.

## గురుకుల విద్యా సంస్థలలో పాత టెండర్ విధానమే కొనసాగించాలి

**- స్వేరోస్ గద్వాల జిల్లా అధ్యక్షుడు బండారి సునంద్.**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ గురుకులాలకు 2025-26 విద్యా సంవత్సరం నుంచి కూరగాయలు, పండ్లు, కోడిగుడ్లు, నాన్వెజ్, క్యాటరింగ్ కు సంబంధించి పాత టెండర్ విధానాన్ని కొనసాగించాలని స్వేరోస్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు బండారి సునంద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కొత్త టెండర్ విధానం అమలులోకి తెస్తే ఈ నెల 13వ తేదీ నుంచి అన్ని గురుకులాలకు నిత్యావసర సరుకులను నిలిపి వేస్తామని హెచ్చరించారు. నిత్యావసర సరుకులకు సంబంధించి పాత టెండర్ విధానాన్ని మార్చారని, దీనివల్ల పాత టెండర్ దారులకు ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. నాలుగు నెలల నుంచి బిల్లులు చెల్లించడం లేదని, కొత్త టెండర్ విధానంలో నిబంధనలు మారిస్తే వాటిని అమలు చేసే ఆర్థిక స్థోమత తమకు లేనందున, ఆ విధానాన్ని సడలించాలని కోరారు. కొత్త టెండర్లలో అధిక ఈఎండీలు పెట్టారని తెలిపారు. మెనూ ప్రకారం కూరగాయలు కావాలంటే మార్కెట్ ప్రకారం ధరలు చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద వర్గాలకు నోటికాడి కూడిని దక్కనివ్వకుండా చేస్తుందని, గురుకుల విద్యా సంస్థలలో పాత టెండర్ విధానాన్ని కొనసాగించాలని హెచ్చరించారు .రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త టెండర్ విధానంలో 3 కోట్ల టర్న్ అవర్ చూపించాలనే నిబంధన చిరు కాంట్రాక్టర్లు కడుపు కొడుతున్నారని, మండలాన్ని ఒక యూనిట్ గా తీసుకోవడం వల్ల,చాలామంది చిరు కాంట్రాక్టర్లు ఉపాధి కోల్పోతుందని తెలిపారు. గురుకులలో కూరగాయలు,పండ్లు, కోడిగుడ్లు,మటన్, ఫుడ్ సరఫరా చేయుటకు పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్వేరోస్ నెట్వర్క్ ద్వారా నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.

## బైరోజు చంద్రశేఖర్‌ను సన్మానించిన ఎస్పీరావుల గిరిధర్

**- తెలంగాణ ప్రాంతం గర్వించదగ్గ శిల్పి బైరోజు**



**వనపర్తి క్రైమ్ మేజర్‌న్యూస్:** ఇటీవల సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నుండి శిల్పకళా రంగంలో "ప్రతిభా పురస్కార అందుకున్న వనపర్తికి చెందిన శిల్పి బైరోజు చంద్రశేఖర్‌ను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ మంగళవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో విభిన్న రంగాలలో ప్రతిభను సాధించిన కళాకారులు ఎంతో మంది ఉన్నారని అలాంటి వారు వెలుగులోకి రావలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. వంశపారంపర్యంగా వస్తున్న శిల్పకళను చంద్ర శేఖర్ చిన్ననాటి నుండి నేర్చుకొని ఎన్నో దేవాలయాలకు వందలాది విగ్రహాలను తయారు చేయడం అభినందనీయమని అన్నారు. నలభై ఏళ్లకు పైగా సాగిన ఆయన శిల్పకళా జీవితంలో ఇలాంటి అవార్డులను అందుకోవడం కొత్త ఉత్సాహాన్నిస్తుందని ఎస్పీ కొనియాడారు. శిల్పిగా,సాహితీవేత్తగా,పరిశోధకుడిగా బహుముఖీయమైన ప్రతిభ కనపరిచిన బైరోజు చంద్ర శేఖర్ మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఎస్పీతమ ఆకాంక్షను తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి సీఐ. కృష్ణయ్య, స్పెషల్ బ్రాండ్ సిఐ, నరేష్, వనపర్తి జిల్లా విశ్వకర్మ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు, మారోజు తిరుపతయ్య, బి.యాదగిరి, మాజీ కౌన్సిలర్, బ్రహ్మ చారి, సుగుణ బ్రహ్మయ్య, సత్యం, ఈశ్వరాచారి, శ్రీనివాసులు, డా.శ్యాంసుందర్,రమేష్, రామ్మోహన్, యాదగిరిచారి, మాధవాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంఘటిత విద్యార్థి ఉద్యమ ఆవిర్భావ దినోత్సవం




**పాలమూరు మేష న్యూస్:** సంగటిత విద్యార్థి ఉద్యమం ఆవిర్భావ దినోత్సవాన్ని ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు ప్రశాంత్, భరత్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయం ఎదురుగా ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడారు. ఆగస్టు 12 (1936)న వ్యవస్థీకృత విద్యార్థి ఉద్యమ స్థాపన దినోత్సవాన్ని ప్రతిఏటా జరుపుతున్నా మన్నారు. సామ్రాజ్యం వాదానికి వ్యతిరేకంగా ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ను 1936లో స్థాపించారని,విద్యార్థుల స్వరాలను వ్యక్తీకరించడానికి ఒక వేదికగా ఉద్భవించి భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి ఆజ్యం పోసిందన్నారు. 1970 లో ఏర్పడ్డ ఎస్ఎఫ్ఐ విద్యా రంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, నందు, మాజీ నాయకులు రాజ్ కుమార్, నాయకులు జ్ఞాపిక, స్రవంతి,సాయి రాఘవ, మనీషా,నవ్య పాల్గొన్నారు

## పరిశ్రమల్లో రక్షణ భద్రత కల్పించాలని కలెక్టర్కు వినతి



**పాలమూరు మేజర్ న్యూస్:** పరిశ్రమల్లో రక్షణ, భద్రత, సౌకర్యాలు కల్పించాలని కొడుకు సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ విజయేందిర బోయి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సేటు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి మాట్లాడుతూ జిల్లాలో శరవేగంగా పరిశ్రమలు విస్తరిస్తున్నాయని, పరిశ్రమల యాజమాన్యాలు మాత్రం కనీస భద్రతా చర్యలు తీసుకోవడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిఘాచి ఫార్మ కంపెనీలో 50 మంది కార్మికులు చనిపోవడం ,మరో 50 మంది తీవ్ర గాయాలపాలై క్షతగాత్రులుగా మారారని ,అలాంటి ఘటనలు జరగకుండా చూడాలని కోరారు.కార్మికులకు రక్షణ సౌకర్యాలు కల్పించడానికి ఫ్యాక్టరీస్ ఆఫీసర్లతో ప్రత్యేక తనిఖీలు చేస్తామని కలెక్టర్ సిఐటియు బృందానికి తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిఐటియు సీనియర్ నాయకులు ఖమర్ ఆలి, జిల్లా కోశాధికారి బి. చంద్రకాంత్ ,జిల్లా నాయకులు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## పదవ తరగతి పాసైన విద్యార్థినికి సన్మానంతో స్కూటీ బహూకరించిన మధుసూదన్ రెడ్డి



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలోని శ్రీకృష్ణవేణి పాఠశాల యందు 2024 2025 సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి మొదటి బహుమానముగా పద్మావతి అనే విద్యార్థినికి స్కూటీ బహకరించిన ప్రిన్సిపాల్ , రెండవ మూడవ నాలుగవ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అబ్రార్, బి.కె.నవ్య శ్రీ, బి.కీర్తన ,ఎస్.జి.చరణ్ తేజ లకు సన్మానించి బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అభివృద్ధి చెందుతున్నప్పుడు వారిని అభినందిస్తే ఇంకా వారు ఉన్నత శిఖరంగా ఎదిగే వెళ్లే అవకాశం ఉంది కాబట్టి వారిని అభినందించాలని అన్నారు. అనంతరం డిఈఓ మాట్లాడుతూ ఈ కాలంలో పిల్లలను పాఠశాలల్లో చదివించడానికి తల్లిదండ్రులు నానా ఇబ్బందులు పడుతున్న సమయంలో వారికి మేము ఉంటాం అంటూ ఉన్నతంగా చదువుతున్న పిల్లలను ఇలా సన్మానిస్తూ వారిని గౌరవిస్తున్న ప్రిన్సిపాల్ ను అభినందిస్తూ మునుముందు ఇలాంటి కార్యక్రమాలతో పాటు పిల్లలను భవిష్యత్ కార్యక్రమం కూడా మంచిగా చూసుకుంటూ ఉంటారని మీకందరికీ తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ఎంఈఓ ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

# ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

**- వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**





**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** పరిశ్రమలలో భద్రతా పరంగా ప్రమాణాలు తనిఖీ చేసి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వి.సి.కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, జిల్లా ఫైర్ ఆఫీసర్, జి ఎం ఇండస్ట్రీస్, కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్, బాయిలర్ ఇన్స్పెక్టర్, బల్క్ డ్రగ్, ఫార్మా, ఫార్మా లేషన్ ఫ్యాక్టరీ ప్రతినిధులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం ప్రాంతంలో గత నెలలో జరిగిన భారీ పేలుడు ప్రమాదం అనంతరం, పరిశ్రమల్లో అమలులో ఉన్న భద్రతా ప్రమాణాలను పునఃపరిశీలించడం, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా నివారించేందుకు చేపట్టే చర్యలపై చర్చించేందుకు సమావేశం నిర్వహించి వివిధ అంశాలను చర్చించారు. ఈ తనిఖీ లో ఆయా పరిశ్రమలలో భద్రతా లోపాలు గమనించి నెల రోజుల్లో సరి చేసుకోవాలని వారికి సూచించారు. జిల్లాపరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశం జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి. ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్ర వారం పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు. టి ప్రైడ్ ద్వారా షెడ్యూల్డ్ తెగకు చెందిన మహిళకు ట్రాన్స్పోర్ట్ సెక్టర్ కింద గూడ్స్ క్యారేజీ వాహనం పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు కమిటీ లో ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ పి.ప్రతాప్ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. డెంగ్యూ, చికెన్ గున్యా ,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పరిశీలించి, రికార్డులను తనిఖీ చేసి అక్కడ ఉన్న సిబ్బంది గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గడిచిన నెలలలో డెంగ్యూ కేసులు, చికెన్ గునియా కేసుల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కింద ఎన్ని సబ్ సెంటర్లు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కింద 13 సబ్ సెంటర్ లు ఉన్నాయని సంబంధిత అధికారులు కలెక్టర్ కు తెలిపారు. క్రిటికల్ సబ్ సెంటర్లు ఎన్ని ఉన్నాయని అడగగా, క్రిటికల్ సబ్ సెంటర్లు మూడు ఉన్నాయి అవి క్రిస్టియన్ పల్లి, అప్పన్నపల్లి, ఏనుగొండ, సబ్ సెంటర్లో డెంగ్యూ, చికెన్ గునియా కేసులు ఎక్కువగా వచ్చాయని సంబంధిత అధికారులు తెలిపారు. కేసు వచ్చినా ఇంటికి వెళ్లి పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని వాళ్లకు అవగాహన కల్పించాలని. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఓపీ, మందుల స్టాక్ వివరాలను తెలుసుకున్నారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఎప్పుడు రోగులకు అందుబాటులో ఉంటూ దవాఖాన ప్రాంగణమును పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.కృష్ణ,మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గద్వాలలో జరుగు మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి**

**- మునిసిపల్ వర్కర్స్ %డ% ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గట్టన్న**



**ఐజ మేజర్ న్యూస్ :** ఈనెల 16వ తేదీ శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బీరెల్లి రోడ్డు లోగల బృందావన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం జిల్లా మహాసభలు జరగనున్నాయని ఈ మహాసభలకు జిల్లాలోని అందరు మున్సిపల్ ఉద్యోగ కార్మికులందరూ హాజరై జయప్రదం చేయాలని సిఐటియు అధ్యక్షులు ఏ వెంకటస్వామి మరియు మున్సిపల్ వర్కర్స్ %డ% ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఘట్టన్న మున్సిపల్ కార్మికులను కోరారు. మంగళవారం అయిజ మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒకసారి మహాసభలు జరుగుతాయని ఈ మహాసభలలో మున్సిపల్ కార్మికులు రెండు సంవత్సరాలుగా చేసిన పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తులో సమస్యలపై చేయబోయే పోరాటాలను నిర్ణయించుకుంటామని తెలిపారు. మున్సిపల్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, అందాక కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీఎఫ్ ఈఎస్ఐ కార్మికుల ఖాతాలో సక్రమంగా జమ చేయాలని మరణించిన కార్మికుల కుటుంబాలకు రావాల్సిన పరిహారాలను వెంటనే ఇవ్వాలని, కార్మికులకు పనిముట్లు డ్రస్సులు నూనెలు తదితర సామాగ్రిని ఇవ్వాలని వర్షాకాలంలో రెయిన్ కోర్టు ఇవ్వాలని కోరారు. 16వ తేదీన జరిగే మహాసభలో వీటన్నిటిపై చర్చించి పోరాటాలను నిర్ణయిస్తామని తెలిపారు. మహాసభలకు గద్వాల, ఐజ, వడ్డేపల్లి అలంపూర్ మున్సిపాలిటీల నుండి అన్ని విభాగాలకు చెందిన కార్మికులందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏ. వెంకటస్వామితో పాటు మున్సిపల్ వర్కర్స్ %డ% ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గట్టన్న, ప్రధాన కార్యదర్శి మహేంద్ర నాథ్, ఐజ మునిసిపల్ వర్కర్స్ %డ% ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎస్. నరేష్, నాయకులు రాకేష్, ఆనంద్, అశోక్, బాలయ్య, దానప్ప, లాజర్, మరియమ్మ, సరిత, సుశీలమ్మ, ఎస్తేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకొత్తపల్లి సంతలో జేబుదొంగల స్వైర విహారం భయాందోళనలో ప్రజలు



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని వారాంతపు సంతలో జేబుదొంగలు స్వైర విహారం చేస్తూ కొనుగోలుదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఉదయం నుంచే సంతకు వచ్చిన ప్రజలు రద్దీలో కొనుగోలు చేస్తుండగా కొందరు జేబుదొంగలు గుంపులో కలిసిపోయి నగదు, మొబైల్ ఫోన్లు అపహరిస్తున్నారు. ఈమధ్య కాలంలో ఇలాంటి ఘటనలు పెరగడంతో కొనుగోలు దారులు భయాందోళనకు లోనై బిక్కుబిక్కుమంటూ కొనుగోలు చేస్తున్నారు.సాయంత్రం సమయాల్లో రద్దీ ఎక్కువగా ఉండటంతో దొంగలకు ఇదిఅనుకూల పరిస్థితిగా మారింది. బాధితులు ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేస్తున్నప్పటికీ, ఘటనలు ఆగకపోవడంతో సంతకు వచ్చే వారు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.స్థానికులు సంత ప్రాంగణంలో పోలీసులు పహారా ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలు అమర్చాలని డిమాండ్ చేస్తున్నారు. భద్రతా చర్యలు చేపడితేనే ప్రజలు నిశ్చింతగా కొనుగోళ్లు చేయగలరని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు పర్వతాలు. చంద్రకళ గ్రామం చంద్రకళ గ్రామానికి చెందిన పర్వతాలు అనే కళాకారుడు సంతలో కూరగాయలు కొనుగోలు చేస్తుండగా తన మొబైల్ ఫోన్ జేబులోనుండి కొట్టి వేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు చర్యలు తీసుకొని ఫోను రికవరీ చేయాలని కోరుతున్నారు. దొంగలను పట్టుకోవాలి అరెస్టు చేయాలి. యాదగిరి పెద్దకొత్తపల్లి గ్రామం. మండలంలో ప్రతి మంగళవారం జరిగే సంతలో దొంగలు స్వైర విహారం చేస్తున్నారు. సంతలో ప్రజలు కొనుగోలు చేస్తుండగా మొబైల్ ఫోన్లు, డబ్బులు, బంగారు నగలను చోరీ చేస్తూ ప్రజలను అనేక ఇబ్బందులకు, భయం దొరుకు గురి చేస్తున్నారు. పోలీసులు ప్రతి మంగళవారం సంతలో నిఘా ఏర్పాటు చేసి దొంగలను పట్టుకోవాలని పట్టుకోవాలి.





## 9 వాహనాలకు 71,500 వేలం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వివిధ నేరాలలో పట్టు పడ్డ16 ద్విచక్ర వాహనాలకు మంగళవారం వేలం నిర్వహించడం జరిగిందని కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. అందులో 9వాహనాలకు అభ్యర్థులు 71,500. రూపాయల వేలం పాడి వాహనాలను దక్కించుకోవడం జరిగిందని సిఐ తెలిపారు. సిబ్బంది, అభ్యర్థులు తదితరులు ఉన్నారు.

## రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం.

### కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామోద్దీన్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఓట్ల చోరీ పై ఆధారాలతో సహా నిరూపించి దేశ వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిన ప్రతిపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సహా విపక్ష ఇండియా కూటమి పార్టీల ఎంపీలను పోలీసులు అరెస్ట్ చేయడం అప్రజాస్వామ్యమని నాగర్ కర్నూల్ డీసీసీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామోద్దీన్ అన్నారు. ఎన్నికల సంఘాన్ని కలిసి ఓట్ల చోరీపై వినతి పత్రం ఇవ్వాలని శాంతి యుతంగా వెళ్తున్న ఎంపీలను అరెస్ట్ చేయడం హేయమైన చర్య అన్నారు, ఓట్ల చోరీ పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రతి తరగతి నుండి విద్యార్థులు టీఎల్ఎం మేళాలో పాల్గొనేటట్టు చూడాలి. ఎంఈఓ శ్రీనివాసరెడ్డి



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అన్ని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఒకటి నుండి ఐదు తరగతుల వరకు ఈనెల 20న నిర్వహించే టీఎల్ఎం మేళాను విజయవంతం చేయడం కోసం మంగళవారం ఎంఈఓ శ్రీనివాసరెడ్డి ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల విద్యా అధికారి శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీఎల్ఎం ఉపకరణాలు విద్యార్థులలో అర్థం చేసుకునే శక్తిని పెంచడంలో, పాఠ్యాంశాలను సులభంగా అవగాహన చేసుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. తరగతి గదిలో సృజనాత్మక పద్ధతులు, ప్రాజెక్ట్ వర్క్, ప్రాక్టికల్ డెమోలను వినియోగించడం ద్వారా విద్యార్థుల్లో ఆసక్తి, చురుకుదనం పెంపొందుతుందని ఎంఈఓ గారు పేర్కొన్నారు. మేళలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తయారు చేసిన టీఎల్ఎం మోడల్స్ ప్రదర్శించగా, ఉత్తమ ప్రదర్శన చేసిన వారికి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కంప్యూటర్ ఆపరేటర్ శివలింగం, ఎంఐఎస్ కోఆర్డినేటర్ స్వామి, సిఆర్పి ఈశ్వర్ పాల్గొన్నారు.

## చెరువు అలుగుకు అడ్డంగా పెరిగిన మొక్కలను తొలగించారు



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలంలోని మల్లయ్య చెరువు అలుగులో నీరు పోకుండా పిచ్చి మొక్కలు అడ్డంగా పెరగడంతో గండీడ్ తహసీల్దార్ మల్లికార్జున్ రావుకు గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో చెరువును పరిశీలించి అలుగులో పిచ్చి మొక్కలు పెరిగి అలుగు పారకుండా ఉండడంతో కట్ట తెగిపోయే ప్రమాదం ఉంది అని తెలుసుకొని స్థానిక నాయకులతో కలిసి జెసిబి తో అలుగులో పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రావు,గోపాల్ రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్దిదారులు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ)శంకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని కృష్ణ , ఆలంపల్లి ,కున్సి, హిందూపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై క్షేత్ర స్థాయిలో ఆయన పరిశీలించారు. గ్రామాల వారీగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఏ ఏ దశలో ఉన్నాయని హౌసింగ్ ఏఈ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ గృహాలను నిర్మించుకుంటున్న లబ్దిదారులు ఇండ్ల నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అధికారుల సహకారంతో ఇండ్ల నిర్మాణాల్లో ఎలాంటి జాప్యం లేకుండా, నాణ్యత ప్రమాణాలు పాటించి వేగంగా ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా లబ్దిదారులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే దశలవారీగా బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మండలంలోని ఖాన్ దొడ్డి లో ఒక్కరికి, ఆలంపల్లిలో ఒకరికి ఇప్పటికే మొదటి దశలో బిల్లు శాంక్షన్ అయ్యి అమౌంట్ వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఆంజనేయులు , పంచాయతీ కార్యదర్శి స్వామినాథ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పల్లె సురేష్, ఈ. అంజప్ప ,వెంకటప్ప, శ్రీను, పల్లె బుడ్డప్ప, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ స్ఫూర్తితో దేశ ఐక్యతకు పాటుపడదాం

### - డీసీసీ అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి.



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** సమాజంలో మత%% సామరస్యం,అభివృద్ధి పట్ల అవగాహన పెంచుతూ దేశ ఐక్యత కోసం పాటు పడదామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే.ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం కర్ణాటక రాష్ట్రం నుండి బయలుదేరిన రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్ర నారాయణపేట జిల్లాలో ప్రవేశించింది.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు,జ్యోతి యాత్రకు సింగారం గేట్ దగ్గర ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ సమాజంలో మతసామరస్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా కృషి చేస్తుందన్నారు.కుల మతాలకు అతీతంగా దేశ ప్రజల్లో ఐక్యత సౌభ్రాతృత్వం పెంపొందించడం యాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు.దేశ ఐక్యత శాంతి సద్భావన కోసం రాజీవ్ గాంధీ చూపిన మార్గాన్ని ప్రజలకు తెలియచేస్తు,యువతలో సామాజిక దేశభక్తి విలువలను,నాటేందుకు ఈ %బష్ట% యాత్ర ద్వారా చైతన్యం తీసుకురావడం జరుగుతుందని వివరించారు.అనంతరం యాత్ర ను తెలంగాణ బోర్డర్ జిలాల్ పూర్ గ్రామం వరకు నిర్వహించి కర్ణాటక రాష్టానికి యాత్రను సాగనంపారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర జాతీయ అధ్యక్షులు ఆర్.దొరై, కన్వీనర్ సుజేంద్ర శెట్టి, అధ్యక్షులు శ్రీనివాసయ్య, పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం, సీనియర్ నాయకులు మనోహర్ ప్రసాద్ గౌడ్, ధన్వాడ మండల అధ్యక్షులు నరహరి ముదిరాజ్,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహిమూద్ ఖురేషి, పిఏసిఎస్ డైరెక్టర్ మల్లేష్, యూసుఫ్ తాజ్,పళ్ల అనిల్,ఎరుకలి వెంకటయ్య,బాపనపల్లి అంజి,మారెప్ప,రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 14 న విద్యుత్ వినియోగ దారుల పరిష్కార వేదిక



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 14 న స్థానిక శ్రీ సత్యనారాయణ కమాన్ దగ్గర ఉన్న ఉప విద్యుత్ కేంద్రంలో గురువారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు సూపరింటెండెంట్ ఇంజనీర్ ( ఎస్.ఈ. ) టి. వెంకటరమణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం గురువారం సీజీఆర్ఎఫ్ ( కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ ఫోరం -1 సి.జీ.ఎం. %డ% మెంబర్ ఫైనాన్స్ శ్రీ. రామాంజ నాయక్ మరియు , ఇండిపెండెంట్ మెంబర్ ఎన్.కె.కె. శ్రీ. వెంకట హైదరాబాద్ వారి నేతృత్వంలో నిర్వహిస్తారని స్థానిక ఎస్.ఈ. పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా లో తరచూ ఏర్పడే అంతరాయాలతోపాటు సరఫరా లో ఏర్పడే హెచ్చు తగ్గులను ఈ వినియోగదారుల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయవచ్చని ఎస్.ఈ. తెలిపారు. నూతన విద్యుత్ మీటర్ల సమస్యలు , కొత్త సర్వీసులు ఇచ్చుటలో జాప్యం, యాజమాన్యం పేరు బదిలీ సర్వీసులో మార్పు , విద్యుత్ సరఫరా పునరుద్ధరణ లో జాప్యం తదితర అంశాలపై ఈ వినియోగదారుల పరిష్కార వేదిక లో నారాయణపేట జిల్లా విద్యుత్ వినియోగదారులు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ట్రాన్స్ ఫార్మర్ ల మార్పిడి , విద్యుత్ పరమైన ఏ సమస్య ఉన్న ఈ వేదిక లో వినియోగదారులు ఫిర్యాదు చేయాలంటే తమ ఆధార్ కార్డు కరెంట్ బిల్లు రసీదు ప్రతి వినియోగ దారుడు తమ వెంట తీసుకుని రాగలరని ఎస్.ఈ. వెంకటరమణ కోరారు. ఈ అవకాశాన్ని నారాయణపేట జిల్లా మక్తల్, కోస్గి, నారాయణపేట సబ్ డివిజన్ పరిధిలోని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఐజలో ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించిన ఎమ్మెల్యే, గ్రంథాలయ చైర్మన్ మార్కెటింగ్ చైర్మన్



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ పట్టణ పరిధిలోని పలు కాలనీలో మంగళవారం రోజున నాయకులు,అధికారులు ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించారు, ఈ ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ కొరకు చిన్న గొడవ జరిగిన చివరకు ముగ్గురు ప్రారంభించి అనంతరం ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు మాట్లాడుతూ దేవ నగర్ కాలనీ బుడగజంగాల కాలనీ, ఎస్సీ కాలనీ లలో (ప్రైమరీ స్కూల్స్) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను పేద పిల్లలకు పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరికి విద్య పరిజ్ఞానం అందించాలని , నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరికి విద్యను అందించాలి, పేద ప్రజలు వారి పిల్లలను చదివించేందుకు నిర్మించడం అనేది చాలా ఆనందించదగ విషయమని అన్నారు. తల్లిదండ్రులు దూర ప్రాంతాలకు పంపియకపోవడం నిరాకరించడం దూర ప్రాంతాలలో పిల్లలను చదివించడంలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు , కాబట్టి ఉచితంగా పేద పిల్లలకు విద్యా అవకాశాలను అందుబాటులో తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేసిందని,ఇట్టి అవకాశాన్ని పేద పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు, ఆలంపూర్ నియోజకవర్గ పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేను మీ వెంట ఉంటానని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం మార్కెట్ యార్డ్ చైర్మన్ మాట్లాడుతూ గత పదేళ్లలో విద్యను ఏమాత్రం పట్టించుకోని టిఆర్ఎస్ పార్టీ ఈరోజు ఇలా చెప్పుకోవడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యతోపాటు మహిళలకు అన్ని రంగాల్లో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ అందరిని పైకి తీసుకొస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని పిల్లలు ఉన్నత చదువులు చదివి రాజకీయాల్లో హుందాగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టుకు హాజరైన జీవీఎస్ నాయకులు



**పాలమూరు మేజర్ న్యూస్:** 2018 ఏడాదిలో గిరిజన విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలనీ కోరుతూ చేపట్టిన నిరసన ధర్నా సందర్భంగా చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేయగా మంగళ వారం కోర్టుకు హాజరైనట్లు గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రవీందర్ నాయక్ తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా గిరిజన విద్యార్థుల న్యాయ మైన సమస్యలపై నిరంతరం పని చేస్తామని అయన తెలిపారు. కోర్టు కు హాజరు అయినవారిలో వీరిలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు వేణు, రామ్ చందర్, మహేష్,సూర్య, చంటి,హరి,ఉన్నారని తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని శేరుపల్లి గ్రామానికి వాసి అయిన చీర్ల బలరామ్ సోమవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న వనపర్తి జిల్లా సగర సంఘం అధ్యక్షులు మోడల తిరుపతయ్య సగర సంఘం శేరుపల్లి గ్రామంలో మంగళవారం మృతుని పార్థీవదేహానికి పూలమాలవేసి, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చి పరామర్శించారు. వారి కుటుంబానికి జిల్లా సగర సంఘం అన్ని వేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అంత్యక్రియలకు గాను ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో చిలుక సత్యం సగర, చీర్ల శ్రీనివాసులు సగర, చంద్రాయుడు సగర, చీర్ల పెద్దనాగులు, సూగూరు మురళి సగర, చీర్ల మహేష్ సగర, చీర్ల ఆంజనేయులు సగర, చీర్ల దేవేందర్సగర, చీర్ల శివ సగర, ఆనంద్ సగర, చీర్ల కాశన్న సగర, చీర్ల మన్యం, చీర్ల రాములు, చీర్ల ఈశ్వరయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# సైఫాన్లు ఓపెన్ కావడానికి సిద్ధంగా ఉన్న సరళసాగర్ ప్రాజెక్టు చుట్టూ పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:తహసిల్దార్ జెకె మోహన్





**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం లోని సరళ సాగర్ ప్రాజెక్టుకు పై నుండి గత కొన్ని రోజుల నుండి భారీ వర్షాలు పడడంతో వరద ప్రవాహం ఎక్కువ రావడంతో సరళ సాగర్ నీటిమట్టం 20 ఫీట్లకు చేరుకుంది. ఎప్పుడైనా వాటంతట అవే ఓపెన్ అయ్యే అవకాశంఉంది. కాబట్టి చుట్టూ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరం ఉంటే తప్ప బయటకి రాకూడదు అని మదనాపురం మండల ప్రజలకు తహసిల్దార్ జె కే మోహన్ తెలిపారు.

# ప్రజల సమస్యలు నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిదృష్టికి తీసుకు వెళ్లిన కొత్తకోట మండలం కాంగ్రెస్ నాయకులు వెంటనే స్పందించి మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రజలకి ఎటువంటి సమస్య తలెత్తకుండా ఉండడానికి తక్షణమే చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. గత పాలకుల వల్లే ఇన్ని రోజులు ట్రాఫిక్ సమస్యలతో కొత్తకోట ప్రజలు ఇబ్బంది పడ్డారు చిన్న చిన్న సమస్యలు కూడా తీర్చలేదు కానీ వారికి లాభాలు వచ్చే పనులు మాత్రం చేసుకున్నారు. అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు అన్నారు. మండల మండల కాంగ్రెస్ నాయకులు దగ్గరుండి పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు కృష్ణ రెడ్డి, బోయజ్, మాజీ జడ్పిటిసి పి జె బాబు, కొత్తకోట 13.వ వార్డ్ మాజీ కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి , ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, లతీఫ్,వెంకటేష్ రెడ్డి,రవీందర్ రెడ్డి, నరేందర్ సాగర్, %జీ%. సుభాష్,సాయిలు యాదవ్,టైలర్ గఫార్, బాలకృష్ణ , శంకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వాహనదారుడు రోడ్డు నియమాలు పాటించాలి - ఎస్సై అశోక్ బాబు



**మాగనూర్ మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని 167 జాతీయ రహదారి పై ఎస్సై అశోక్ బాబు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించి వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్ఐ తెలిపారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ వంటి సర్టిఫికెట్లను తప్పకుండా తమ దగ్గర ఉంచుకోని ప్రయాణించాలన్నారు. అదేవిధంగా వాహనదారులు హెల్మెట్ ,సీట్ బెల్ట్ ను తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. వాహనాలను మితిమీరిన వేగంతో నడపరాదని, త్రిబుల్ రైడింగ్ , మైనర్ డ్రైవింగ్ చేయరాదని వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని తెలిపారు. ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# బలవంత భూసేకరణకు రైతుల ఘోర నిరసన అధికారులు బలవంతపు సంతకాలు అపాలి.



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని ఎడవెల్లి, పెద్దపొర్ల గ్రామాల్లో మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రైతుల భూములను బలవంతంగా సేకరించేందుకు ఎమ్మార్వో ప్రయత్నించాడని, స్థానిక పోలీసులు సహకరించారని గ్రామస్థులు ఆరోపించారు. అధికారులు రైతులను భయపెట్టి సంతకాలు తీసుకోవడానికి ప్రయత్నించడం సరికాదని భూ నిర్వాసితులు మండిపడ్డారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితులు మాట్లాడుతూ మా భూముల కోసం చివరి వరకూ పోరాడతాం అన్నారు "భయపెట్టి సంతకాలు తీసుకోవడం చట్టవిరుద్ధం అని రైతు సంఘం నాయకులు వాపోయారు ఈ నిరసనలో జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, ఉపాధ్యక్షులు ధర్మరాజు, జిల్లా సహాయ కార్యదర్శి తరుణ్ రెడ్డి, ముఖ్య సలహాదారులు గోపాల్ రెడ్డి, అనిల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నర్వలో క్రీడా ప్రాంగణం పరిశీలన.... విద్యార్థుల కల నెరవేరుస్తాను.... మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి....



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రం లో జాంద్రా గుట్ట క్రీడా ప్రాంగణాన్ని మంగళవారం రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,స్పోర్ట్స్ ఎండీ సోని బాల దేవి,వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ నర్వ మండలం లో అభినాతణమైన గ్రౌండ్ ప్రక్రియ చేద్దాము అనుకున్నాము కానీ కొన్ని ఇబ్బందుల వల్ల ఆగింది. ఈ మండలం స్పోర్ట్స్ మినిస్టర్ గా మండల కేంద్రం లో చేద్దాం అని తపనాతోటి తీర్చిదిద్దుదాం, అతి తొందరలో మక్తల్ నియోజకవర్గలో ఎక్కడ లేని విధంగా నిర్మించుకుందాం అన్నారు. %చీూ% ఆడితే ఈ గ్రౌండ్ లో ఆడాలి అని యువకులు కంకణం కట్టుకొని ఉన్నారు మీ యొక్క కళ నెరవేరుస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి, ఎండీ సోని బాల దేవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, స్పోర్ట్స్ విభాగం అధికారులు నర్వ మండల తహసీల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, పంచాయితీ కార్యదర్శి బుచ్చరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్, ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, శరణప్ప, అంజిరెడ్డి, అశోక్ గౌడ్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# విజయవంతమైన శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** భక్తుల పాలిట కల్పతరువు, మంత్రాలయం గురుసార్వభౌమ శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన ఉత్సవాలు గద్వాలలో గత మూడు రోజులు పాటు ఘనంగా జరిగాయి. గద్వాల పట్టణంలోని భీమ్ నగర్ లో గల శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయంలో పూర్వారాధన,మధ్యారాదన, ఉత్తరారాధన సందర్భంగా శ్రీ స్వామి వారి బృందావనానికి పంచామృతాభిషేకం, అష్టోత్తర పారాయణము, హస్తోదకం, మంగళహారతులు, రథోత్సవం నిర్వహించారు. మంగళవారం ఉత్తరారాధన సందర్భంగా పవమాన హెూమం, రథోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మన్నూరు ప్రహల్లాద చారి పట్టణానికి చెందిన పలువురు భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకునీ మొక్కులు సమర్పించుకున్నారు.

# బ్రైట్ స్టార్స్ హై స్కూల్ ఐజ అటల్ టింకరింగ్ ల్యాబ్ లో మెగా టింకరింగ్ డే-2025



**ఐజ మేజర్న్యూస్:** నీతి ఆయోగ్ అటల్ ఇన్నోవేషన్ మిషన్ వారు నిర్వహించిన మెగా టింకరింగ్ డే 2025లో ఐజ పట్టణానికి చెందిన బ్రైట్ స్టార్స్ హై స్కూల్ విద్యార్థులు వారి అటల్ టింకరింగ్ ల్యాబ్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దేశంలోని పదివేల అటల్ టింకరింగ్ ల్యాబ్లలో ఒకటేసారి నిర్వహించినటువంటి వినూత్నమైన కార్యక్రమం. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వ్యాక్యూమ్ క్లీనర్ ని ఎలా తయారు చేయాలో వీక్షించి తయారు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ అనే అంశం పైన స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీసి వారిలోని శాస్త్రీయ నైపుణ్యాన్ని పెంపొందించేందుకు పాటు పడిందని బ్రైట్ స్టార్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ జేపీ ఎస్తేరు పాఠశాల అటల్ టింకరింగ్ ల్యాబ్ ఇన్చార్జ్ దివ్య జ్యోతి ఈ యొక్క కార్యక్రమంలో ఎంతో వినూత్న ప్రయోగాన్ని ల్యాబ్ లో ఉన్న పరికరాల ద్వారా చేయించారు.

# ఘనంగా ముగిసిన శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని షేరెల్లి వీధిలో గల శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో 354 శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. గత మూడు రోజులుగా స్వామివారికి పంచామృతాభిషేకాలు అర్చనలు హస్తోదకం రథోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విచారణ కర్త ప్రభాకర్ రావు, అర్చకులు,భక్తులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# బంగారు భవిష్యత్తుకు పరుగు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నేటి బాలలే రేపటి బావి భారత పౌరులు-నవసమాజ నిర్మాతలు,విద్యతోనే పిల్లలకు బంగారు భవిష్యత్ సాధ్యమవుతుంది.పిల్లలను క్రమశిక్షణతో చదివించి సన్మార్గంలో నడిపించడానికి సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి, చిన్నప్పటినుంచి మంచి లక్షణాలను అలవర్చాలి,మండల పరిధిలోని కారుకొండ గ్రామంలో మంగళవారం ఉదయం ఈ చిన్నారులు పరిగెడుతూ మేజర్ న్యూస్ కు కనిపించిన దృశ్యం.

## ప్రమాద బీమా చెక్ అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్:** చిన్నచింతకుంట మండల పరిధిలోని పలమరి గ్రామానికి చెందిన ఎల్ వెంకటన్న విద్యుత్ షాక్ తో మృతి చెందడం జరిగింది విద్యుత్ శాఖ ద్వారా రూ 40.000 లు ప్రమాద బీమా చెక్ ను మృతి చెందిన కుటుంబ సభ్యులకు దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారులు స్థానిక నాయకుల సమక్షంలో అందజేశారు. ప్రమాద బీమా చెక్ అందజేసిన వారిలో టీపీసీసీ కార్యదర్శి అరవింద్ కుమార్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్ల మద్రి నరేందర్ రెడ్డి మండల విద్యుత్ అధికారి సురేష్ బాబు ఉన్నారు.

## జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**- పునరావాస కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలీ**
**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులు, కాలువలు, నిర్వాసితులకు పునరావాస కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ తన ఛాంబర్ లో భూసేకరణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లాలో చేపడుతున్న ఇరిగేషన్ ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువల నిర్మాణం కొరకు ఇరిగేషన్ శాఖ ద్వారా పెట్టిన భూసేకరణ ప్రతిపాదనలకు ఇప్పటి వరకు రెవెన్యూ, సర్వే అధికారులు తీసుకున్న చర్యల పై సమీక్ష నిర్వహించారు. భూసేకరణకు సంబంధించి ఇంకా పెగ్ మార్కింగ్ చేయని వాటిని పెగ్ మార్కింగ్ చేయించడం, ఎంజాయ్మెంట్ సర్వే అయిన వాటికి అవార్డ్ పాస్ చేయాలని సూచించారు. కానాయపల్లి నిర్వాసితులకు పునరావాస కేంద్రం ఏర్పాట్ల పై సైతం సమీక్షించారు. నిర్వాసితులకు అవసరమైన సదుపాయాల పై చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కిమ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, జి.సెక్షన్ సూపరిండెంట్ మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కష్టాలు.. పొద్దంతా పడిగాపులు నిరాశతో వెనుదిరుగుతున్న రైతులు....



**నర్వ మేజర్ న్యూస్:** ఆలస్యంగా కురుస్తున్న వర్షాలతో ఆందోళన చెందుతున్న రైతులకు యూరియా బస్తాలు మరో పరీక్ష పెడుతున్నాయి. సహకార సంఘాల్లో రైతులకు సరిపోయేన్ని బస్తాలు ఇవ్వకపోవడంతో పొద్దంతా సాగు పనులు వదులుకొని సొసైటీ గోడౌన్‌ల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తున్నది. నాలుగైదు రోజులుగా పనిగట్టుకొని వస్తున్నా చివరికి యూరియా దొరకడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్వ మండల కేంద్రాల్లోని సొసైటీ గోడౌన్ వద్దకు మంగళవారం తెల్లవారుజామునే వర్షానికి నానుకుంటూ రైతులు ఆధార్ కార్డులు, భూమి పాస్ బుక్ జిరాక్స్ పట్టుకొని వరుసలో యూరియా బస్తాల కోసం పడిగాపులు కాస్తున్నారు. ఒక్క ఎకరాకు ఒక్క బస్తా ఇస్తామనే నిబంధన పెట్టడంతో రైతులు తమ వరకు వస్తాయో లేదోనని దిగులు చెందుతున్నారు. మంగళవారం పలు గ్రామాల నుంచి రైతులు సొసైటీ గోడౌన్ వద్దకు వచ్చినా నాలుగు రోజుల నుండి తిరిగిన కొందరి రైతులకు మాత్రమే బస్తాలు దొరకడంతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. నర్వ మండల కేంద్రంలోని సొసైటీ గోడౌన్ వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు వేచి ఉన్నా కొందరికి మాత్రమే బస్తాలు ఇవ్వడంతో.. అందని వారు తీవ్ర నిరాశతో వెనుదిరిగారు.

## జమ్ములమ్మ, పరుషరామ స్వామి కళ్యాణ మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

### - పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జములమ్మ ఆలయ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి,కృష్ణమెహన్ రెడ్డి కి శాలువా కప్పి ఆహ్వాన పత్రికను అందజేశారు. అలాగే జమ్ములమ్మ పరుషరామ స్వామి 5వ వార్షిక కళ్యాణ మహోత్సవ పోస్టర్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి చేతుల మీదుగా వాట్సాప్ వీడియో ను ఆవిష్కరించారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు ఈ నెల 18న సోమవారం జమ్మిచేడు గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం నందు సాయంత్రం 5గంటలకు ఎదుర్కోళ్ళు జరుగుతాయని, 19న మంగళవారం ఉదయం 12:15 ని.లకు జమదగ్ని సమేత జమ్ములమ్మ కళ్యాణ మహోత్సవము,సాయంత్రం 5గంటలకు పల్లకి సేవ,ఈనెల 20న బుధవారం ఉదయం 8గంటలకు ధ్వజ అవరోహణం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నడిగడ్డ ఇలవేల్పు అయినా జమ్ములమ్మ అమ్మవారి గద్వాల నడిగడ్డ ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన అమ్మవారి మొక్కులు తీసుకోవడానికి వివిధ ప్రాంతాలైన కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ వంటి ప్రాంతాల నుండి ప్రతి సంవత్సరం అమ్మవారి దర్శనానికి జనవరి నుండి జూన్ వరకు భక్తులు రావడం జరుగుతుందన్నారు. గత సంవత్సరము శ్రావణమాసం చివరి మంగళవారం జములమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవంకు విచ్చేసిన భక్తులకు, ప్రజలకు, ఎలాంటి ఇబ్బందులు అసౌకర్యాలు లేకుండా అన్ని సౌకర్యాలతో కళ్యాణ మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఆలయ కమిటీ చైర్మన్ కు సూచించారు. దేవాలయ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకట్రాములు, ఆలయ ఈవో పురంధర్, ఆలయం కమిటీ డైరెక్టర్స్ రాధా రెడ్డి, మధుమతి, చంద్రశేఖర్, అక్కల శ్రీనివాసులు, వెంకటేష్, ముసిలన్న, వీరేష్, క్రిష్ణ, వెంకటేష్, భీమన్న , మాజీ ఆలయం కమిటీ డైరెక్టర్ అభిలాష్, సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, నాయకులు నజీర్ అహ్మద్ ఉరుకుందు, గంగాధర్ గౌడ్, శేఖర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యాసన సామర్థ్యం పెంచే విధంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలి

**- ఆత్మకూరు జిల్లా పరిషత్ లోవిద్యార్థుల విద్య సామర్థ్యం పై ఆశ్చర్యం వ్యక్తం చేసిన కలెక్టర్**
**- పదవ తరగతి విద్యార్థి ఆరవ తరగతి లెక్కలు చేయలేక వెనుకబాటు**
**- గణిత ఉపాధ్యాయుడిపై కలెక్టర్ ఆగ్రహం... నిర్లక్ష్యపు పద్ధతి మార్చుకోవాలని హితవు**







**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసన సామర్థ్యం పెంచే విధంగా నిబద్ధతతో బోధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మంగళవారం ఆత్మకూరు మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ కంప్యూటర్ ల్యాబ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభోత్సవం చేశారు. తెలంగాణ కోడు మిత్ర పథకం కింద ఖాన్ అకాడమీ ద్వారా విద్యార్థులు కంప్యూటర్ ద్వారా విద్యను నేర్చుకునేందుకు ఉన్నత పాఠశాలకు 10 కంప్యూటర్లు మంజూరు చేశారు.కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభోత్సవం చేసిన కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్నెట్, హెడ్ సెట్ లు ఏర్పాటు చేసి విద్యా సామర్థ్యాలు తక్కువ ఉన్న విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా మంజూరు ఆయన కంప్యూటర్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అనంతరం 10వ తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులకు చిన్న సంకలనం లెక్క ఇచ్చి పరిష్కరించమని అడిగారు. దాదాపు 8నిమిషాలు వ్యవధి ఇచ్చిన ఒక్కరు సమాధానం రాయలేకపోయారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించిన కలెక్టర్ నిర్ఘాంతపోయారు. 10వ తరగతి విద్యార్థులు 6వ తరగతిలో ఉన్న చిన్న లెక్కను పరిష్కరించకపోవడం ఏమిటని లెక్కల మాస్టారును ప్రశ్నించారు. పద్ధతులు మార్చుకోవాలని, విద్యార్థులకు అంకిత భావంతో పాఠాలు బోధించాలని చెప్పారు. మళ్ళీ నెల రోజులకు వస్తానని ఎప్పటిలోగా లెక్కలలో విద్యార్థులు అభ్యసన సామర్థ్యం పెంచాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆత్మకూరు తహసిల్దార్ చాంద్‌పాషా, సి.యం.ఒ మహానంది, మండల విద్యా అధికారి, ప్రధానోపాధ్యాయుడు కలెక్టర్ వెంట ఉన్నారు.

## కారణజన్ముడు ఎర్ర సత్యం : రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** ఎర్ర సత్యం కారణజన్ముడు అని ఇలాంటి ధైర్యశాలి మళ్లీ జన్మించలేడు అని తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం ఎర్ర సత్యం వర్ధంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలోని ఎర్ర సత్యం విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా కర్నాటక, మహారాష్ట్రలలో సైతం ఎర్ర సత్యం పేరుమీద బ్రతికిన వాళ్ళు చాలా మంది ఉన్నారని ఆయన చెప్పారు. ఎర్ర సత్యం ఆశయాలను కొనసాగిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎన్ పి వెంకటేష్, మారే పల్లి సురేందర్ రెడ్డి సిజె బెనహార్ మరియు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757